# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 30, జనవరి 2025 | 16 పేజీలు




## ఎన్నికల ప్రవర్తన నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలి



కలెక్టర్ పమేలా సత్పతి

16లో..



# చేనేత అభయ హస్తం పథకాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేయాలి..

- సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి
- చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- సెస్, చేనేత జౌళి అధికారులతో సమీక్ష సమావేశం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2 లో..

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : చేనేత అభయ హస్తము పథకాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని వ్యవసాయ,సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సెస్,చేనేత శాఖ అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల (సెస్) నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు, పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు.




2 లో..

# 60ఏళ్లు నడిచిన.. గరిబోళ్ల ప్యాసింజర్ రైలు.. ఎందుకు నిలిపివేసారు?

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త: 78సంవత్సరాల భారతవని చరిత్రలో ప్రపంచ దేశాలతో పోటి పడుతూ, ఎన్నో శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆగ్ర దేశాల సరసున నిలిచిన మన దేశం భారతదేశం. విమానాలు, హెలికాప్టర్లు, వందేభారత్ అధునాతన రైళ్లు, సూపర్ ఫాస్ట్ ఉన్నత శ్రేణి ఎక్స్‌ప్రెస్‌లో, డబ్బున్న మహారాజులు మధ్యతరగతి వాళ్లు నిత్యం ప్రయాణిస్తు ఉంటారు. రెక్కాడితే గానీ, డొక్కాడని నిరుపేద ప్రయాణికులు కూలీ పనులు, ఇస్తారాకుల కట్టలు, మిరపకాయలు, పాలు, కూరగాయాలు, చీపురుకట్టలు, చిన్న చిన్న చిరువ్యాపారాలు చేసుకుని జీవించే ప్రయాణికులు సౌత్ సెంట్రల్ రైల్వే (దక్షిణి మధ్య రైల్వే)లోని ఖాజీపేట-బలార్షా సెక్షన్ల మధ్య గత 60సంవత్సరాలుగా నడిచిన నాగపూర్-ఖాజీపేట పాసింజర్, (ప్రస్తుతం ఖాజీపేట-అజ్ని ప్యాసింజర్‌ను) దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఆ రైలు బండిని రద్దు చేయడంతో, ప్యాసింజర్ రైలులో ప్రయాణించే పేద ప్రయాణికులు ఆరు మాసాలుగా అష్టకష్టాలు పడుతున్నారు.

కేంద్ర మంత్రులకు పట్టదా..? పేదల ప్రయాణం రైల్వే అధికారులకు గిట్టదా.. ? ప్రయాణికుల ఆగ్రహం..

## మున్సిపల్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి



- పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- 100 ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

16లో..



# కొనసాగుతున్న సర్వే

- సర్వేనెంబర్ 437, 251,లో సుమారు 600 ఎకరాలు భూమి
- రెండు రెవెన్యూ టీములతో ప్రారంభమైన సర్వే
- మొదటిరోజు 50 ఎకరాలు పూర్తయిన సర్వే
- 10 నుండి 12 రోజులు పట్టనున్న సర్వే
- సర్వే పూర్తయిన తర్వాత అర్హులు ఎవరు అనర్హులు ఎవరు తేలనున్న వైనం
- నర్సింగాపూర్ భూకబ్జాపై ఏమి జరుగుతుందోనని జిల్లా ప్రజలు ఎదురుచూపులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ భూమి కొందరు భూ బకాసురులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కొమ్ముకై కబ్జా చేయగా ఇట్టి విషయం బహిర్గతం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ భూ కబ్జా వ్యవహారం బయటకు రావడంతో జగిత్యాల జిల్లా ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇట్టి విషయం జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకోవడంతో రెండు రెవిన్యూగా టీములుగా ఏర్పాటు చేసి మంగళవారం నుండి సర్వే ప్రారంభించారు ,సుమారు 600 ఎకరాల భూమిని సర్వే చేయడానికి 12 రోజులు పట్టనుంది. ఈ సర్వే బుధవారం రోజున సుమారు 50 ఎకరాలు..

2 లో..

# 60ఏళ్లు నడిచిన.. గరిబోళ్ల ప్యాసింజర్ రైలు..

మొదటి పేజి తరువాయి..

తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, పలువురు పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికి ఈ రైలు బండి రద్దుపై ఎవరు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలోని పార్లమెంట్ సభ్యుడు, ప్రస్తుత కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కి పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేసిన రైలు పునఃరుదరణ కాకపోవడం వల్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఖాజీపేట నుండి రాత్రి 8గంటలకు బయలుదేరే ఈ ప్యాసింజర్ రైలు ఖాజీపేట, హసనపర్తిరోడ్, ఉప్పల్, జమ్మికుంట, బిజిగిరిషరీఫ్, పొత్కపల్లి, ఒదెల, కొలనూర్, కొత్తపల్లి, పెద్దపల్లి, రాఘవపూర్, రామగుండం, పెద్దంపేట, మంచిర్యాల, రవీంద్రఖని, మందమర్రి, బెల్లంపల్లి, రేచిన్‌రోడ్, రేపల్లవాడ, ఆసిఫాబాద్ రోడ్, రాళ్లపేట, సిర్పూర్ కాగజ్‌నగర్ ఈ 22 రైల్వే స్టేషన్లలో సింగరేణి గనులలో పనిచేసేవారు, చిరువ్యాపారాలు చేసుకునేవారు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ రైల్వే స్టేషన్ల నుండి నిత్యం అప్‌లో.. డౌన్‌లో సుమారు ఐదువేల మంది పేద ప్రయాణికులు టికెట్ ధర చెల్లించి ప్రయాణిస్తుంటారు. 60ఏళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో

ఉన్న ఈ ఒక్క ప్యాసింజర్ రైలును అధికారులు రద్దు చేస్తే, ఈ ప్రాంతానికి చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఎందుకు పట్టించుకోవడం లేదని, బుధవారం జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు వారి గోడును వెల్లబూసుకున్నారు. ఇప్పటికైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ఖాజీపేట అజ్ని పాసింజర్ రైలును తక్షణమే పునఃరుద్ధరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అదే విధంగా హైదరాబాద్-న్యూఢిల్లీ నడిచే దక్షణ్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో గతంలో స్టాఫ్ అయిన విధంగానే, ఇప్పుడు సైతం యధావిధంగా స్టాఫ్ కొనసాగించాలని ఈ ప్రాంత ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. 60ఏళ్ల పాటు నడిచిన గరిబోళ్ల పాసింజర్ రైలు ఇప్పుడు నిలిచిపోవడం ఈ పేద ప్రజల ప్రయాణం నేతలకు పట్టదా..? రైల్వేశాఖకు గిట్టదా..? అంటూ ప్రయాణికులు నూటిగా ప్రశ్నిస్తున్నారు..?

# ఆకట్టుకున్న ఎంజేపి విద్యార్థుల క్షేత్ర పర్యటన

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం ముల్కనూరు మహిళా స్వశక్తి పాల డైరీ, ముల్కనూరు రైతు సహకార గ్రామీణ బ్యాంకు, జిన్నింగ్ మిల్లు వాటిలో పత్తి బెళ్ళు ఏర్పడటం,



కొత్తపల్లిలోని విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న తీరును విద్యార్థులు పరిశీలించారు. వాటి వివరాలను అక్కడ సిబ్బంది చెప్పుటతే నమోదు చేసుకున్నారు. పాల డైరీలో పాలను సేకరించే విధానం, పాశ్చరైజేషన్ ప్యాకింగ్ తయారీ విధానం, ఇతర తీపి పదార్థాల తయారీని కూడా విద్యార్థులకు అక్కడి సిబ్బంది వివరించారు. మహిళా స్వశక్తి డైరీ సాధించిన ప్రగతి, విజయాలు, ప్రస్థానం రికార్డులు పాల ఉత్పత్తిలో పురోగమిస్తున్న తీరును డాక్యుమెంటరీ ద్వారా వివరించారు. తదనంతరం గ్రామీణ సహకార బ్యాంకులో విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా ముల్కనూరు గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని వివరించారు. అక్కడి నుంచి నేరుగా కొత్తపల్లిలో గల విత్తనోత్పత్తి కేంద్రానికి చేరుకొని విత్తన ఉత్పత్తి ప్రక్రియ ఎలా జరుగుతుంది..? దానిలోని అంశాలు, ప్యాకింగ్ తదితర విషయాలను విద్యార్థులు పరిశీలించారు. కమలాపూర్ ఎంజేపి బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాదూరి రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ, సుమారు 700 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సంగీతం, హస్తకళలు, చిత్రలేఖనం,ఆరోగ్య పర్యవేక్షకులు, పాఠశాల సిబ్బంది ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సర్వే

మొదటి పేజి తరువాయి..

సర్వే కాగా మిగతాది 10 నుండి 12 రోజులు కానుంది. అనంతరం పేపర్ వర్క్ రికార్డు తదితర నివేదికలు తయారు చేసి ఆ భూమిలో ఎంతవరకు పట్టాలు పొందారు ఎంతవరకు కబ్జాయింది ఎవరి ఆధీనంలో ఉన్నది ఎవరు సాగు చేస్తున్నారు ఎవరు కమర్షియల్ గా వ్యవహరిస్తున్నారు తదితర అన్ని విషయాలు నివేదికలు తయారు చేసిన అనంతరం భూకబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది జిల్లా ప్రజలు వేచి చూస్తున్నారు. ముందుగా ఉన్నతాధికారులు భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొంటున్నారు.. ఇట్టి భూకబ్జా విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కావడంతో భూకబ్జా భూమిని స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.



## సర్వే పూర్తయిన తర్వాత భూకబ్జాదారులపై చర్యలు ఉంటాయి.

## ఎరుకొండ శ్రీనివాస్ జగిత్యాల రూరల్ తాసిల్దార్

జగిత్యాల జిల్లా నరసింగపూర్ గ్రామ శివారులో 437, మరియు 251 సర్వే నెంబర్లు సుమారు 600 ఎకరాల భూమిలో భూకబ్జాదారులు ప్రజాప్రతినిధులు ,అధికారులు కబ్జా చేసి పట్టాలు పొంది రైతుబంధు పొందారు అనే విషయం తెలిసింది . ఇట్టి విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనాత్మక కావడంతో ఈ భూమిని సర్వే చేయడం ప్రారంభించామని సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వ భూమిలో ఎవరు మోకపై ఉన్నారు ఎవరు సాగు చేస్తున్నారు ఎంతవరకు ఆక్రమించుకున్నారు ఏమైనా కమర్షియల్ గా వాడుకుంటున్నారా తదితర విషయాలు పరిశీలించి నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేసిన అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో నిరసనలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ అధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి అధ్యక్షతన కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో " ఆరు అబద్దాలు ఆరవై ఆరు మోసాలను కొనసాగిస్తూ ప్రజా పాలన పేరుతో నయవంచన పాలన కొనసాగిస్తూ సంక్షేమ పథకాల అమలులో తీవ్ర వైఫల్యం చెందుతున్న క్రమంలో గ్రామసభల పేరిట ప్రజలను త్రిశంకు స్వర్గంలో కొట్టు మిట్టాడేలా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిరసనగా బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి బోయినపల్లి మండల శాఖ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జనవరి 26న రాత్రి 12 గంటలకు డబ్బులు వేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు రూపాయి పడలేదని, రుణమాఫీ, రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు అన్ని బోగస్ అని పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు మళ్లీ గ్రామ సభల పేరిట ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఓట్ల కోసం వస్తే వారి హామీల అమలు విషయం పై నిలదీయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహా చారి, అమిరిసెట్టి గంగయ్య, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, బ్రహ్మ ప్రసాద్, శరత్, రజినీకాంత్, సాయి కుమార్, స్వామి, పర్శయ్య, తిరుపతి, అనిల్, వెంకటేశ్, ప్రసాద్, ధర్మేంద్ర, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేనేత అభయ హస్తము పథకాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేయాలి..

మొదటి పేజి తరువాయి..

ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. చేనేత జౌళి శాఖ చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలన్నారు.ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 హెచ్‌పి వరకు 50 విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని,యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని తుమ్మల ఆదేశించారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జిఓఎంఎస్ నంబర్ 1, 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కోకు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు,చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిరిసిల్ల సెస్ మరియు చేనేత అంశాలపైన మంత్రికి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సమావేశాలలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ , వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ రఘునందన్ రావు , సహకారశాఖ డైరెక్టర్ శ్రీ ఉదయ్ కుమార్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, సెస్ అధికరాలు,ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఫ్లెక్సీ దహనం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజాయుద్దనౌక గద్దర్ పద్మశ్రీ అవార్డుపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫ్లెక్సీ ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని, తన పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్యవంతులు చేశారని అన్నారు. గద్దర్ చేసిన కృషిని తెలియని కేంద్రమంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి.రాహుల్, ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్, అరుణ్, సందీప్, పంజాల రాజు గౌడ్, బండ నవీన్, చిట్యాల రేవంత్, శనిగరపు తరుణ్, గాలిబు నరేష్, నాగరాజు, బేకుల శ్రావణ్, సాయి, అజయ్,రవితేజ, బన్ని,సాయి,అజయ్ తదితరనాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

వీణవంక, ప్రభాత వార్త:

దళిత బంధు సాధన కమిటీ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు కు బుధవారం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తు దళితనేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజక వర్గం ఇంచార్జి ఒడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దళిత నేతలకు మద్దతుగా మండల సీనియర్ కాంగ్రెస్ నేత హుస్సేన్ మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా దళిత సంఘాలు చేస్తున్న న్యాయ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించిందని, దీనికి హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి ఒడితల ప్రణవ్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, ఒడ్డేపల్లి కొమురయ్య, గాజుల రాజేందర్, కండె మహేందర్, నాగిడి రామ్ రెడ్డి, మధుకర్ రెడ్డి తో పాటు పాల్గొన్నారు.



# ప్రజాభిప్రాయ సేకరణ అంటే.. అధికారంలో ఉన్నవారే మాట్లాడటమా?

గోదావరిఖని, ప్రభాత వార్త:



ప్రజాభిప్రాయ సేకరణ అంటే కేవలం అధికారంలో ఉన్నవారే మాట్లాడటమా.. ఇతరులు ఎవరు మాట్లాడకుండా చేయడమా అని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పోలీస్ నిర్బంధంలో ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించడం ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఇబ్బందాలు కొనసాగించి ప్రజాభిప్రాయ సేకరణ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణను రద్దుచేసి మళ్లీ ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలన్నారు. నక్సలైట్లను, దొంగలను తీసుకువెళ్లినట్లు ప్రతిపక్ష నాయకులను ఉదయం వచ్చి పోలీసులు అదుపులోకి తీసుకొని నిర్బంధాలు కొనసాగించడం సరైన విధానం కాదని ఆయన ఖండించారు. ఎన్టీపీసీ ప్లాంట్ ఏర్పాటు విషయంలో గతంలో ఎంతోమంది స్థానిక గ్రామస్తులు తమ భూములను కోల్పోయి ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేశారని వారికి ఇప్పటి వరకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఎన్టీపీసీ యాజమాన్యం విఫలమైందని విమర్శించారు. కనీసం మోళిక వసతులను కూడా కల్పించడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలను మానుకోవాలి ఆయన సూచించారు

# ఆర్జీ 2లో సమస్యలపై స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**-సమస్యలపై జిఎం దృష్టికి తీసుకెళ్లిన గుర్తింపు సంఘం నాయకులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నెలకొన్న సమస్యలపై జిఎం బి.వెంకటయ్య గుర్తింపు సంఘం నాయకులు, వివిధ విభాగాల అధికారులతో బుధవారం స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని న్విహించారు. ఈ సందర్భంగా ఏరియాలో నెలకొన్న సమస్యలపై గుర్తింపు సంఘం నాయకులు జిఎం దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ఇపి సీనియర్ మెకానిక్, ఇపి సీనియర్ ఎలక్ట్రిషియన్, ఇపి ఆపరేటర్ ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని, ఓసిపి 3 సిహెచ్‌పిలో ఫైర్, డస్ట్‌ను నివారించేందుకు పాండ్స్‌ను ఏర్పాటు చేయాలని, జిఎం ఆఫీస్‌లో వాహనాలకు అనుగుణంగా పార్కింగ్ షెడ్‌ను ఏర్పాటు చేయాలని, ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, జనరల్ మజ్దూర్ ఖాళీలను త్వరగా భర్తీ చేసి, ప్రతి సబ్ స్టేషన్‌లో ఎలక్ట్రిషియన్‌ను తప్పనిసరిగా నియమించాలని, ఏరియా వర్క్ షాప్‌లో కోవిడ్19కి ముందు మాదిరిగా ప్లేడేలను పెంచాలని, కాలనీ, పోతన కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరగా పరిష్కరించి, ప్రతి క్వార్టర్‌కి నీరు అందేలా చర్యలు తీసుకోవాలి, కాలనీలో అలాగే పోతన కాలనీలో ఉన్న క్వార్టర్స్ యొక్క డ్రైనేజ్‌ల క్లీన్ చేయించాలని, మొత్తం 11అంశాలపై జిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కార్పొరేట్ ఉన్నత స్థాయి అధికారుల అనుమతులు, పరిష్కార సాధ్యా సాధ్యాలు పరిజ్ఞానలోకి తీసుకొని సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు కె.రాజరత్నం, జిగురు రవీందర్, బి.శ్యాంసన్, జి.సాంబశివ రావ్, ఎ.రవి కుమార్, మామిడి మహేందర్, అధికారులు మధుసూధన్, ఎ.నెహ్రూ, సంతోష్ కుమార్, సుజన్ మెహ్రా, ధనుంజయ, ఎర్రన్న, ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

# గద్దర్‌పై బండి సంజయ్ తీరు మార్చుకోవాలి

ఓదెల ప్రభాతవార్త:



ప్రజా యుద్ధ నౌక తెలంగాణ ప్రజల పక్షాన పోరాడిన గద్దరన్నను అవమానించడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రం ఓదెలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు ఎంపికలో కేంద్ర ప్రభుత్వం తీరును వారు తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దరన్నను వ్యక్తిగతంగా అవమానపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరు మార్చుకోవాలని వారు హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటులో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ గాయంతో ప్రజలను చైతన్యవంతులను చేసిన గద్దరన్నకు తెలంగాణ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని రానున్న రోజుల్లో గద్దర్ కు కేంద్ర ప్రభుత్వం అవార్డును కచ్చితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గద్దర్ పై వ్యాఖ్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కాసరపు ఐలయ్య గౌడ్, నోముల మాధవరెడ్డి, సిరిశెట్టి రాహుల్ జంగా రాజిరెడ్డి, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల పోచమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రామగిరి ఎస్సై చంద్రకుమార్ మరియు సిబ్బందితో యుక్తంగా బుధవారం ఉదయం 10 :30 గంటలకు అక్కడికి వెళ్ళినారు. అక్కడ కల్వచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ అనునతడు పెద్దపల్లి నుండి వచ్చిన పెంచాల సాయికృష్ణ (పెద్దపల్లి),దేవర్నేని సుమంత్ (కొదురుపాక), సుల్తానాబాద్ అను వారిద్దరికీ గంజాయి అమ్ముతుండగా పెంచాల సాయి కృష్ణ మరియు దేవరనేని సుమంత్ ఇద్దరు పట్టుబడినారని ఎస్ఐ తెలిపారు. కల్వచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ పోలీసులను చూసి పారిపోయినాడన్నారు. ఇట్టి సంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 30 గ్రాముల గంజాయి మరియు బైకు, మొబైల్ ఫోన్ ల స్వాధీనం చేసుకోవడం జరిగింది ఎస్సై పి చంద్రకుమార్ తెలిపారు.

# పదో తరగతిలో 100 ఉత్తీర్ణతకు కృషి చేయాలి

పెద్దపల్లి డీఈవో మాధవి

ప్రభాత వార్త ఎలిగేడు:



పదవ తరగతి పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పెద్దపెల్లి డీఈవో మాధవి అన్నారు బుధవారం ఎలిగేడు మండలం దులికట్ట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు డీఈవోతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిజిలి సదయ్యతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# అనారోగ్య సమస్యలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ర్యామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం సేంటినరి కాలనీకి చెందిన దాయాకి శ్రీనివాస్ తండ్రి వెంకట నరసయ్య (56) సంవత్సరంలు,కులం బుక్క అయ్యావారు అను సింగరేణి ఉద్యోగి గత ఆరు నెలల నుండి కడుపునొప్పి మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుచున్నాడు. ఆస్పత్రిలో ట్రీట్మెంట్ చేయించుకున్న బాగుపడక పోవడం వలన మనస్థాపానికి గురైనాడు. బుధవారం 29/ 1/ 2025 రోజున దయాకి శ్రీనివాస్ తను నివాసముంటున్న శీగి2 551 క్వాటర్ లో ఉదయం అందాద మూడు గంటల 40 నిమిషాలకు తన భార్య అయిన అరుణ నిద్రలేచేసరికి వరండాలో గల రేకుల షెడ్డు కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడని శ్రీనివాస్ పెద్ద కూతురు దయాకి అలియాస్ వైద్య మోనిక,భర్త ప్రవీణ్ (31)జమ్మికుంట అనునామే ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగినదని ఎస్ఐ చంద్ర కుమార్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ముస్తాబాద్ కొండాపురం శివారు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న చంద్రమోళి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈనెల 28న ఎలాంటి అనుమతి లేకుండా ముస్తాబద్ మండలం కొండాపూర్ శివరులోని మానేరు వాగు నుండి దొంగతనంగా చంద్రమోళి అనే వ్యక్తి టిప్పర్ లో ఇసుకను అక్రమంగా తరలించడం జరిగిందని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రావని ఆపి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి దేవరాజ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. దేవరాజ్ గతంలో బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేశాడని అన్నారు.

# దొంగకు దేహశుద్ధి... పోలీసులకు అప్పగింత

వేములవాడ, ప్రభాతవార్త.



తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి అడ్డంగా బుక్కయ్యాడు ఓ దొంగ. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ పట్టణం లోని గాంధీ నగర్‌లో బుధవారం తెల్లవారు జామున ఓ ఇల్లు తాళాన్ని ఇనుప రాడ్‌తో పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడు. తాళం పగుల గొట్టిన శబ్దం రావడంతో ఇరుగు పొరుగు వారు లేచి చూసే సరికి నెత్తిపై టవల్ కప్పుకొని చేతులకు గ్లౌజ్ వేసుకొని బయటకు వస్తున్న దొంగను స్థానికులు పట్టుకున్నారు. స్తంబానికి తాళ్ళతో చేతులను కట్టేసి చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని దొంగను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దొంగతనం చేసిన వ్యక్తి జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారాం గ్రామానికి చెందిన కొమురయ్య రాజన్న దర్శనానికి వచ్చి దొంగతనానికి పాల్పడ్డట్లుగా గుర్తించారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో గుడుంబా స్థావరాలపై ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ మిట్టపల్లి శ్రీనివాస్ బుధవారం దాడులు నిర్వహించారు. మండలంలోని నిమ్మపల్లి, దేవునితండా, వట్టిమల్ల, బావుసాయిపేట, కమ్మరిపేట తండాల్లో ఈ దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 7 లీటర్ల నాటు సారాను సీజ్ చేశారు. 8 మందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేసి నాటు సారాకు బాధ్యులైన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్ఐ శైలజ, సిరిసిల్ల ఎక్సైజ్ ఎస్ఐ ప్రణీత్, సిబ్బంది ఉన్నారు.

# గాయపడ్డ గీత కార్మికుడు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన మామిండ్ల ఎల్లయ్య గౌడ్ అనే కల్లు గీత కార్మికుడు గాయపడ్డాడు. కల్లు గీసేందుకు బుధవారం ఉదయం తాటి చెట్టుపైకి ఎక్కే క్రమంలో మోకు జారి కింద పడ్డాడు. దీంతో గాయపడ్డ ఎల్లయ్య గౌడ్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, గాయపడ్డ ఎల్లయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# పద్మశ్రీ అవార్డు గద్దర్‌కు ఎందుకు ఇవ్వాలి..?

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాటలు అక్షరాల నిజమని, పద్మశ్రీ అవార్డు గద్దర్ కు ఎందుకు ఇవ్వాలన్నా వ్యాఖ్యలపై రాద్ధాంతం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పాటలతో అనేకమంది బడుగు బలహీన వర్గాల పిల్లలని నక్షలిజం వైపు మళ్లించి ఎందరో తల్లులకు కడుపు కోత మిగిల్చారన్నారు. స్వామియే శరణం అయ్యప్ప మా కొంప ముంచావురా అయ్యప్ప అంటూ దేవుళ్ళపై విమర్శలు చేసినందుకు అవార్డు ఇవ్వాలని ప్రశ్నించారు. దేశం కోసం, ధర్మం కోసం పోరాడే దేశభక్తులను చంపించినందుకు అవార్డు ఇవ్వాలా? లేదా గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని మాజీ స్పీకర్ ని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను చంపించినందుకు ఇవ్వమంటున్నారా అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని సూటిగా అడుగుతున్నామన్నారు. పద్మశ్రీ అవార్డు గురించి విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆత్మ విమర్శ చేసుకోవాలని,వారి వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్యం నమ్మని వాడు,ఓటు వేయని వాడు, ప్రజా హక్కులను విస్మరించినవాడు పాటలతో రెచ్చగొట్టి ప్రజల జీవితాలను నాశనం చేసినందుకు అవార్డు ఎందుకు ఇవ్వాలని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చెట్లపెల్లి సాగర్, జక్కుల ప్రవీణ్,గందె నవీన్,గుండేటి సంజీవ్ ,దమ్మ సంతోష్,రుద్ర ప్రశాంత్,కంఠం ఉదయ్, మామిడిపెల్లి విజయ్,వాసం సతీష్,గుండేటి సాయికుమార్,వాసాల నవీన్,రుద్ర విగ్నేష్, వెగ్యరపు అభిషేక్,జిల్ల ఉదయ్,మిట్టపెల్లి రవి,నల్ల ప్రణయ్ ,తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జి మంజూరు కి నిధులు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో గల చెరువు వద్ద ఉన్న మత్తడి దగ్గర బ్రిడ్జ్ నిర్మాణం కోసం నాయకుడు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ. 7 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి భీమారం మండలాలు అభివృద్ధికి దూరమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల ఏఎంసి చైర్మెన్ మాదం వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, సీనియర్ నాయకులు శ్రీపతి రాజేశ్వర్, ముసకేం జలందర్, కంటే పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై కలెక్టర్ సమీక్ష

కరీంనగర్,ప్రభాతవార్త:



ఈనెల 1 నుండి జిల్లాలో నిర్వహించిన రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ, ఆర్టీసీ, పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల గురించి రోడ్లు, భవనాల శాఖ అహికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేయడం, ప్రమాదాల నివారణకు హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి బస్సుకు అతికించడం మంచి విషయమని అన్నారు. పాఠశాలల యజమానులు స్కూల్ జోన్ ఏరియాలలో సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులను ట్రాఫిక్ పార్క్ సందర్శించేలా చూడాలని, తద్వారా వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలుగుతుందని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ పవన్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్, ప్రభాతవార్త:



కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ పై కాంగ్రెస్ పార్టీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ.. దేశద్రోహం కేసు, అర్బన్ నక్సలైట్ గా ఉన్న గద్దర్ కు పద్మ శ్రీ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ఎలా సిఫార్సు చేస్తారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఇండ్లు, రైతు భరోసా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, పథకాల పేరుతో ప్రజల మనసును మళ్లించడానికి పద్మశ్రీ అవార్డులను తెరపైకి తీసుకొస్తున్నారని తెలిపారు. దేశ ద్రోహం కేసు, అర్బన్ నక్సలైట్ గా ఎంతోమంది పోలీసుల హత్యలకు కారణమైన గద్దర్ కు పద్మ శ్రీ అవార్డు కోసం రేవంత్ రెడ్డి ఎలా సిఫార్సు చేస్తారు అని విమర్శించారు. మాదిగ బిడ్డ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇస్తే కాంగ్రెస్ ఎందుకు ఓర్వలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ పై ఉన్న కేసులు ఎందుకు ఎత్తివేయలేదో తెలియజేయాలని అన్నారు. బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రాపాక ప్రవీణ్, నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, మీస రమణయ్య, వాసాల భానుచందర్, బుద్దుల తిరుపతి, మాచర్ల కోటేశ్వర్, నందగిరి బలరాం, సింగిరెడ్డి రమణారెడ్డి, దొంగల శ్రీధర్ ,ఆదిమూలం శ్రీనివాస్, మడ్డి రాకేష్, చొప్పరి అశోక్, కొండ్ర శంకర్, కొమ్ము అనిల్ యాదవ్, తుడిచర్ల మహేందర్,పాకాల దేవేందర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

## అరుణ కు బంగారు పతకం

సేవకు గుర్తింపుగా పురస్కారం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల పరిధిలో అన్నారం గ్రామానికి చెందిన ఆరెల్లి అరుణ ప్రభంజన్ చేస్తున్న సామాజిక సేవకు గుర్తింపుగా బంగారు పతకాన్ని చిన్న జీయర్ స్వామి, అభయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బాలచందర్ చేతుల మీద బుధవారం అందుకోవడం జరిగింది. అభయ 18 వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదులో నిర్వహించారు. అన్నారం గ్రామానికి చెందిన ఆరెల్లి అరుణ ప్రభంజన్ అభయ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తుంది. అరుణ ప్రభంజన్ సమాజానికి చేస్తున్న సేవను గుర్తించి ఉత్తమ సోల్జర్, ఉత్తమ కోఆర్డినేటర్ అవార్డు, బంగారు పతకాన్ని అందుకోవడం జరిగింది. అరుణ ప్రభంజన్ ఎంపిక పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# కోరుట్ల వార్త

## డ్రోన్ సర్వే ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రభుత్వ అమృత్ 2.0 క్రింద కోరుట్ల పట్టణములో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ ద్వారా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు పట్టణంలోమున్సిపల్ ప్రత్యేక అధికారి, అడిషనల్ కలెక్టర్ తీ. గౌతమ్ రెడ్డి ఇట్టి సర్వే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో మొత్తం 48 సర్వే పాయింట్ గుర్తించామన్నారు. ఈ పాయింట్లకు అనుగుణంగా ప్రత్యేక డ్రోన్ ద్వారా ఇట్టి సర్వే చేపడుతున్నామని, ఈ సర్వేకు పట్టణ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తీ.తిరుపతి, టిపిఓ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాస్, టీపీస్ రమ్య, గోపాల్ రావు, డ్రోన్ సర్వేయర్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలకు హద్దులు నిర్ణయించాలని తహశీల్దార్‌కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని చెరువులు, కుంటలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హద్దులు నిర్ణయించి కబ్జాలు కాకుండా కట్టడి చేయాలని కోరుతూ కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల వెంకట కిషన్ కు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ చెరువులు, కుంటలు కబ్జా దారుల కబంధ హస్తాల్లో బంది అయిన వాటిని కాపాడి వాటికి హద్దులు నిర్ణయించి పట్టణ ప్రజలకు, గంగపుత్రులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదు మేరకు రెవెన్యూశాఖ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు వెంటనే హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన లేటర్ ను తహశీల్దార్ కు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎస్ రాజయ్యలు పాల్గొన్నారు.

## 31న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

-ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎన్.నరేందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలకు ఈ నెల 31న వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు ఈ నెల 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బును చెల్లించి రశీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బేటి బచావో.. బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: బేటి బచావో - బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని మిషన్ శక్తి పథకం , మహిళా సాధికారత కేంద్రం , మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యం లో బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద మినీ స్టేడియం పాత బస్సు స్టాండ్ నుండి జిల్లా కార్యాలయ సమూహం వరకు మహిళలు, పిల్లలతో బైక్ మరియు సైకిల్ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ బాల బాలికల లింగ నిష్పత్తి సమానత్వం సాధించేల కృషి చేస్తున్నా మన్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించ చాలన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ, అందరు చట్టాల పై అవగాహన తో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను తెల్సుకొని సమానత్వం తో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని వివిధ రంగాలలో రాణించిన బాలికలను మరియు మహిళలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో



జిల్లా సంక్షేమ అధికారి బి నరేష్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ , ఎస్ సిఅభివృద్ధి అధికారి, రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కే. రాము, ఐ సి డి ఎస్ సి డి పి వోలు,ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన బోర్ వెల్ వేయించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలోని నాయక గూడెంలో ప్రజలు నీటి ఏద్దడితో ఇబ్బంది పడుతున్నారని నాయకపు గూడెం ప్రజలు స్థానిక కాంగ్రెస్ నాయకులు తోగిటి సురేందర్, చెట్ల శేఖర్, పోరాడి రాజేందర్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా తక్షణం స్పందించిన ఎమ్మెల్సీ బోర్ వెల్ వేయడానికి సరిపడా నిధులు మంజూరు చేయించి బుధవారం రోజున నూతన బోర్వెల్ ను వేయించారు అని స్థానిక నాయకులు తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకుని వెళ్లగా తక్షణ స్పందించి ప్రజల కష్టాన్ని అర్థం చేసుకొని అడగగానే బోర్వెల్ మంజూరు చేయించినటువంటి జీవన్ రెడ్డికి బోర్వెల్ మంజూరుకు కృషి చేసినటువంటి స్థానిక కాంగ్రెస్ నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. .

# సహస్రలింగాల దేవాలయంలో మోని అమావాస్య ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస వెయ్యి లింగాలతో నిర్మాణమైన సహస్ర లింగాల దేవాలయంలో అంగరంగ వైభవంగా మోని అమావాస్య వేడుకలు జరిగాయి అందులో భాగంగా బుధవారం రోజున వెయ్యి మంది మాతలు వెయ్యి లింగాలకు అభిషేకాలు జరిపారు ఉదయం 8 గంటల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భక్తులు సహస్ర లింగాల దేవాలయంలో భారీగా హాజరయ్యారు అభిషేకాల అనంతరం రెండు వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు రమాదేవి దంపతులు అనంతుల లవ కుమార్ రజిని దంపతులు ఆలయ ఫౌండర్ చైర్మన్ నల మాసు గంగాధర్ ఆలయ ట్రస్ట్ సభ్యులు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు మాతలు పాల్గొన్నారు

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు పాలాభిషేకం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఇటీవల పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ కు కొడిమ్యాల మండల కేంద్రంలో మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ, ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు చేస్తున్న కృషికి గాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పద్మశ్రీ అవార్డు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎలుగుర్తి రవీందర్, నురుగు శ్రీను, కొత్తూరు స్వామి, పర్లపెల్లి ఆనందం, పర్లపెల్లి ప్రసాద్, డి.నర్సయ్య, అక్కెనపల్లి నరేష్, ప్రభుదాస్, ఏలేటి నరసింహారెడ్డి, అంకం జనార్దన్, ఉప్పు శేఖర్, భోగ రాకేష్, భూమేష్, చెన్న దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలు రాష్ట్రం అంతటా అమలు చేయాలని బిజెపి నాయకుల రాస్తారోకో

శంకరపట్నం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలు పేరుతో సామాన్య జనాన్ని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ ఆగం చేస్తుందని, రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కేవలం మండలానికి ఒక్క గ్రామంలోనే అమలు చేయడానికి నిరసిస్తూ బుధ వారం బిజెపి శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ప్లా కార్డులు పట్టుకొని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి 6 గ్యారంటీల అమలు పేరుతో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తినిపించుకుంటూ ఆగం చేస్తుందని, వారు హామీ ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని తద్వారా ప్రజలు అయోమయంతో పాటు ఆగమవుతున్నారని వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలను అందించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాల రైతులతో పాటు లబ్ధిదారులతో ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు, మాజీ మండల అధ్యక్షుడు కుమార్ యాదవ్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కొండల్ రెడ్డి, చుక్కల శ్రీకాంత్, నిమ్మశెట్టి సంపత్, గూళ్ళ రాజు, పోతునూరి రాజు, బొజ్జ సాయి ప్రకాష్, దాసరి సంపత్, మహిపాల్, సందీప్, సాయిలతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రియాద్ లో గ్లోబల్ లేబర్ మార్కెట్ సదస్సు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబల్ లేబర్ మార్కెట్ సదస్సు బుధవారం ప్రారంభం అయింది. 45 దేశాల కార్మిక మంత్రులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, 200 మంది వక్తలు, 100 కు పైగా దేశాల నుంచి 5 వేలకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ) జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ రామచంద్ర కుంతియా, తెలంగాణకు చెందిన వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి, రియాద్ లో నివసిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన సామాజిక సేవకురాలు చేతన జగదీష్వారి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ, ప్రైవేట్ రంగం, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ప్రతినిధుల మధ్య సమావేశాలు జరుగుతాయి. ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ ఆర్థిక సంస్థ సహకారంతో 50కి పైగా ప్రత్యేక చర్చలు జరుగుతాయి. కీలకమైన లేబర్ మార్కెట్ సవాళ్లను పరిష్కరించడం, వినూత్న పరిష్కారాలు, ఉత్తమ పద్ధతులు (బెస్ట్ ప్రాక్టీసెస్), ప్రపంచ అనుభవాలను ప్రదర్శించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. దేశాలు, సంస్థల మధ్య ఒప్పందాలు జరుగుతాయి.ఈ సందర్భంగా మంద భీంరెడ్డి మాట్లాడుతూ వేగవంతమైన మార్పులకు అనుగుణంగా స్థిరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, యువత ఎదుర్కొంటున్న సవాళ్లను పరిశీలించడం, వారి పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించాలనే ప్రపంచ స్థాయి లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్న విషయం గుర్తుకు వస్తున్నదని అన్నారు.

## బీజేపీ నాయకులకు సన్మానం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల బ్రహ్మంగారి దేవాలయం లో పంచ గుండాత్మక హోమం ఘనంగా నిర్వహించారు ఐదు హోమ గుండాలతో దాదాపు 50 జంటలు ఇట్టి హోమ కార్యక్రమంలో పాల్గొన్న ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు టీవీ సత్యన్న మరియు విశ్వబ్రాహ్మణ జగిత్యాల పట్టణ అధ్యక్షులు సంకోజీ వెంకటరమణ మరియు సంఘం సభ్యులు జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడిగా కొక్కు గంగాధర్ మరియు రూరల్ అధ్యక్షునిగా ఇట్నేని రమేష్ ఎన్నికైనందుకు విశ్వబ్రాహ్మణ సంఘం తరపున సంఘ సభ్యులు మరియు కుల బాంధవులు బీజేపీ నాయకులకు సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు విశ్వబ్రాహ్మణ సంఘం కుల కుల పెద్దలు గాజోజు నిరంజన్ చారి, భల్యాల గంగారం, కుంభోజు నారాయణ, రోజు నారాయణ, పెగడపల్లి శ్రీను, శ్రీ పెల్లి భూమయ్య, హనుమాన్లు, రాజేందర్ బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ రాగిళ్ల సత్యనారాయణ జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి జిల్లా కార్యదర్శి పెద్ద గంగారం మాజీ కౌన్సిలర్ కాయితి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల యూనిట్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రభాతవార్త ఎలిగేడు:
వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా 100 సబ్సిడీతో యూనిట్లకు ఫిబ్రవరి 2 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు

# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

మెట్‌పల్లి ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని,అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలో మినీ స్టేడియాన్ని, గ్రౌండ్ ని క్షేత్రస్థాయిలో ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా స్టేడియం ఆవరణలోని ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ దశలోనే ఆగిపోయిన బిల్డింగ్ లను సందర్శించి ఆగిపోయిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం క్షేత్రస్థాయిలో బిల్డింగ్ లో ఉన్న చెత్త వ్యర్థాలను పిచ్చి మొక్కలను శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు.అలాగే మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రజ పాలన సేవ కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్ల కోసం వచ్చే దరఖాస్తులు నిరంతర ప్రక్రియ కావున ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెట్ పెల్లి పట్టణంలోని పురపాలక సంఘంలోని డంపింగ్ యార్డ్, వైకుంఠధామమును కలెక్టర్ పరిశీలించి,డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. అలాగే వైకుంఠధామంలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, నీటి




సదుపాయం కల్పించాలని ఆవరణలో ఉన్న వ్యర్థాలను, వస్తువులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మోహన్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, డీఈ ఈ నాగేశ్వరరావు, టిపివో రాజేంద్రప్రసాద్, రత్నాకర్, విష్ణు వర్ధన్, సిబ్బంది వున్నారు.

## మెట్‌పల్లి వార్త



### మెట్‌పల్లి సిఐ నిరంజన్‌రెడ్డికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కేంద్ర ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, జాఫర్,మిట్టపెల్లి రాజేందర్,ఎల్ల రాజు,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ గోపాలమిత్ర అవార్డు గ్రహీతకు అంబేద్కర్ సంఘం సభ్యుల సన్మానం

ప్రభాతవార్త,పెగడపల్లి:



డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని దేవికొండ గ్రామానికి చెందిన లింగంపెల్లి నర్సయ్య కు బతికేపెల్లి వెటర్నరీ సెంటర్ విధులు నిర్వహిస్తు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఉమ్మడి కరీంనగర్ పశు గణనాభివృద్ధి సంస్థ వారు అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న నరసయ్యకు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజాం ముఖ్య అతిధిగా హాజరై ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు అంజయ్య,మాజీ సర్పంచ్ ఆరెల్లి గంగయ్య,బొమ్మెన స్వామి,దీకొండ మహేందర్,చంటి బాబు, తడగొండ లక్ష్మణ్,తడగొండ శ్రీనివాస్,వడ్కాపురం అనిల్,రౌట్ల లచ్చయ్య,కిరణ్,జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

### ఓసిపి 3లో సమస్యలపై మెనేజర్‌కు వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 3లో నెలకొన్న సమస్యలపై గని మెనేజర్‌కు ఎఐటియుసి నాయకులు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఓసిపి 3లో డంపర్, డోజర్‌లకు డీజిల్ నింపేందుకు బూజర్‌లను, ఎక్స్ ప్లోజివ్స్ మెటీరియలను తరలించడానికి ఎక్స్ ప్లోజివ్ వ్యాన్‌లను వాడడం జరుగుతుందని, అవి చాలా పాతబడ్డాయని, దీంతో వాటిని నడిపే డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డీజిల్ బూజర్‌లు డీజిల్ లేకేజీలతో ఫైర్ ఉన్నచోట పనిచేసే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. ఎక్స్ ప్లోజివ్ వ్యాన్‌లు కూడా సరిగా లేకపోవడం వలన కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో నాయకులు బి.శ్యాంసన్, ఆవుల రవి కుమార్, మోటపలుకుల మహేందర్, ధనుంజయ్, రవి కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్ శర్మ, మొగిలి రమేష్ తదితరులున్నారు.

### ఓసిపి 1ను సందర్శించిన ఎన్విరాన్మెంట్ జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం సందర్శించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఓసిపి 1కు వచ్చిన సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ జింగిటి రాజశేఖర్ ఆయనను సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఆర్జీ 1, 2, 3, భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా ఓసిపి 1, అన్ని ఏరియాలలో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, యాక్టింగ్ మేనేజర్ శ్రీనివాస రావు, ఎస్ఈ ఈఅండ్ఎం ఇన్‌ఛార్జి సిహెచ్‌పి గవ్వల శ్రీనివాస్, పర్యావరణ అధికారి కిషన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, కాలరీ ఇంజనీర్ జీఎస్ నజీర్ అహ్మద్, సెక్షని ఇన్‌ఛార్జి జివి సత్యనారాయణ, ఇతర అధికారులు కోటయ్య, కొమరయ్య తదితరులున్నారు.

### గుండెపోటుతో కన్నుమూసిన అంతర్గాం ఎంపిడిఓ

-నివాళి అర్పించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అబ్దుల్ అలీం బుధవారం గుండెపోటుతో కన్నుమూశారు. మంచిర్యాల పట్టణంలో నివాసం ఉంటున్నారు. బుధవారం ఒక్కసారిగా ఛాతిలో నొప్పివచ్చి గుండెపోటుతో మృతి చెందారు. కాగా ఆయన మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంపిడిఓ అలీం భౌతిక కాయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

### ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 2వ గని నూతన ఫిట్ కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ 1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ జనగామ నర్సయ్య ఆధ్వర్యంలో బుధవారం 2వ గనిలో జరిగిన సమావేశంలో గని ఫిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఫిట్ సెక్రటరీగా చీరాల సురేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన ఫిట్ కమిటీని గని మేనేజర్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ జనగామ నర్సయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కార్మికుల పక్షాన వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తుందని, కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కమిటీ పాటుపడుతుందని అన్నారు. అలాగే అసోసియేషన్ ఏర్పడి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సింగరేణి ఏరియాలలో ఎక్కడ లేని విధంగా ఆర్జీ 1 జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కార్మికులు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పాటు చేసుకున్నామని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గంగారపు లింగమూర్తి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల కృష్ణ, డిప్యూటీ సెక్రటరీ ఆరెపల్లి రామచందర్, దాట్ల ఉమేందర్, కాటం సురేష్ బాబు, రమేష్, శ్రీకాంత్, నరేష్ నాయక్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్ అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో బుధవారం విద్యార్థుల సౌకర్యం కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఆనంద్‌బాబు, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నేమురి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గద్దర్ విషయాన్ని తెరపైకి తెచ్చి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మేడిపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు హామీలను అమలు చేస్తామని చెప్పి గ్రామాల్లో గ్రామసభల పేరు మీద జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు ప్రజల్ని మోసం చేసి చివరికి మండలానికి ఒకటే గ్రామంలో ఈ పథకాల అమలు చేస్తున్నట్లు దశలవారీగా మిగతా గ్రామాల్లో చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎప్పటికప్పుడు ప్రజల యొక్క దృష్టిని మరల్చేటువంటి ప్రయత్నం చేస్తూనే ఉంది దాంట్లో భాగంగానే గద్దర్ కి పద్మశ్రీ అవార్డు కేంద్రం ఇయ్యకుండా మోసం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అవాక్కులు, చివాక్కులు పేల్చడం కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం జరిగిందన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు వచ్చే అర్హత ప్రమాణాలు ఉన్నాయా లేవా ఆలోచించి ప్రతిపాదనలు పంపాలి తప్ప ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయొద్దన్నారు. ఈ సమావేశంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి కొప్పెర జలంధర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మండల యువ మోర్చా అధ్యక్షుడు గోసుకి మధుసూదన్ మండల అధికార ప్రతినిధి దాసరి రఘు, చందా రమేష్ శివ పాల్గొన్నారు



# ఘనంగా మాఘ అమావాస్య పూజలు

ఎల్లారెడ్డిపేట జనవరి 29 : ప్రభాతవార్త



మండలంలోని ఆయా గ్రామాల్లో మాఘ అమావాస్య పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎల్లారెడ్డిపేట శ్రీలక్ష్మి కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయం తో పాటు రాచర్ల గొల్లపల్లి గాలం గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అక్కపల్లి శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి ఆలయాలు బుధవారం భక్తజనులతో కిటకిటలాడాయి, ఎల్లారెడ్డిపేటలోని శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయంలో అనువంశిక దేవాలయ అర్చకులు త్రివిక్రమ రామాచార్యులు మాధవాచార్యులు విష్ణుచార్యులు కేశవ చార్యులు విజయ్ చార్యులు అష్టభుజ కేశవ స్వామి వారికి విశ్వక్షేణ ఆరాధన లక్ష్మీ గౌరీ పూజ విష్ణు సహస్రనామాలు, పుణ్య వచనం బ్రహ్మ కలశపూజ స్వామికి అభిషేకం అంకురార్పణ అష్ట భుజ కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. పాల్గొన్న భక్తజనులకు సిరా పులిహోర ప్రసాదాన్ని వితరణ చేశారు.ఆలయ కమిటీ చైర్మన్ పారిపెల్లి రామ్ రెడ్డి, కమీటి ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కమిటీ ప్రతినిధులు గంప నరేష్ మేగి నరసయ్య, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నంది కిషన్ , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సందుపట్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు, అక్కపల్లిలో మండలంలోని అక్కపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో వెలిసిన పూరతన శ్రీ బుగ్గ రాజ రాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాఘ అమావాస్య ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయ ప్రాంగణంలోని నూతనంగా నిర్మించిన కోనేరులో భక్తులు స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి పెద్దఎత్తున క్యూ కట్టారు. శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామిని , శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తులు ఉపవాస దీక్షాలో వచ్చి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు బుగ్గ శ్రీ రాజ రాజేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న భక్తకోటికి అన్న ప్రసాదం వితరణ పెద్ద ఎత్తున చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు దుకాణాలు వెలిశాయి. ప్రతీ మాఘ అమావాస్య రోజున పెద్దఎత్తున జాతర నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బుగ్గ వాసు శర్మ పంతులు అభిషేక పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు, గోగూరి ప్రదీప్ రెడ్డి , చందర్ రావు , భూమిరెడ్డి , పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కోప్పుల రవింధర్ రెడ్డి, శంకర్ యాదవ్, జంకే లచ్చిరెడ్డి , భక్తులు, తదితరులు పాల్గొన్నారు, మండల ప్రజలు భక్తజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకాని స్వామివారి కృపకు పాత్రులయ్యారు, గాలంగుట్ట శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని గాలంగుట్ట శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా మాఘ అమావాస్య జాతర జరిగింది, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు తండోపతండాల తరలిరాగా అత్యంత వైభవంగా జాతర జరిగింది. ఎల్లారెడ్డిపేట సత్సంగ సదనము అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై సత్సంగం నిర్వహించారు , హరే రామ హరే రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే నామంతో ఆ గుట్ట రామనామ స్మరణతో మారుమోగింది, ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో భారీ ర్యాలీ గుట్ట వరకు నిర్వహించారు, జాతరలో పాల్గొన్న గ్రామస్తులకు భక్తులకు గొల్లపల్లి గ్రామానికి చెందిన పాతూరి మల్లారెడ్డి పుష్పలత, వారి కుమారుడు నరసింహారెడ్డి, లావణ్య దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొన్నవేని రాజు యాదవ్, వైస్ చైర్మన్ గోగూరి రాజిరెడ్డి కమిటీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు తిక్కయ్య గారి సత్తిరెడ్డి, గొర్రె మల్లేశం, పయ్యావుల రామచంద్రం, వంగల దేవయ్య, భూక్య ప్రకాష్ నాయక్, ,డైరెక్టర్లు మర్రి నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ సుధాకర్ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బర్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, మండలంలోని ఆల యాలను బొప్పాపూర్ ఎఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ బాయి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి వైస్ చైర్మెన్ గుండాడి రాంరెడ్డి పట్టణ అద్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి , వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.జాతరలలో దొంగ తనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎల్లారెడ్డిపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




## బతుకమ్మ చెరువులోకి నీటి విడుదల

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:



పెద్దలింగాపూర్ గ్రామ శివారులో ఉన్న బతుకమ్మచెరువు లోకి నీటిని విడుదల చేయడంతో గ్రామాల రైతులు బుధవారం ఆనందం వ్యక్తం చేశారు .స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ చొరవతో నీటి విడుదల జరిగిందని పేర్కొన్నారు . రంగనాయక సాగర్ డ్యాం నుండి చేరువులోకి నీరు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే సత్యనారాయణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పసుల వెంకటి , ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, మాదిరెడ్డి నవీన్ రెడ్డి , మాతిరెడ్డి రామచంద్రారెడ్డి , బొప్ప సత్యం , వాడే కిషన్ రెడ్డి , గుర్రాల రంజిత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు ను మందకృష్ణ మాదిగ కు ప్రధానం చేయడాన్ని వక్రీకరించి వివాదానికి దారి తీసేలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు . వారి వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ నాయకులు విద్వేషాలను వివాదాలను సృష్టిస్తున్నారని విమర్శించారు . యువతను నక్సల్ దారిలో ప్రేరేపించిన గద్దర్ కు వత్తాసు పలకడం బాధా కరమన్నారు . ఇప్పటికైనా చిల్లర వేశాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయగౌడ్ తాజా మాజీ సర్పంచ్ లు చింతలపెల్లి తిరుపతి రెడ్డి , కాచం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మామిడి హరీష్, అసెంబ్లీ బాధ్యులు బత్తిని స్వామి, మండల నాయకులు చిమ్మన కొట్టు శ్రీనివాస్, పిల్లి గోపాల్ ఉన్నారు .

## చిత్రబార్ సీజ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రభాతవార్త సిరిసిల్ల పట్టణంలోని చిత్ర బార్ రెస్టారెంట్ మున్సిపల్ కమిషనర్ లావణ్య బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ కట్టనందున బార్ సిజ్ చేయడం జరిగిందన్నారు. బార్ యజమాని జిందం చక్రపాణి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సిజ్ చేశారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. ఎక్సైజ్ అధికారులతో బార్ సీజ్ చేసే అధికారం మున్సిపల్ అధికారులకు ఉందా అని ఫోన్లో అడిగితే బార్ సీజ్ చేసే అధికారం ఉండదని రెస్టారెంట్ సిజ్ చేయవచ్చు తెలిపారు . ట్రేడ్ లైసెన్స్ ఫీజు 41950 రూపాయలు బార్ యాజమాన్యం చెల్లించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నర్సరీలలో సీడ్ డంప్లింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

కారేపల్లి జనవరి 29 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీలలో నర్సరీల యందు సీడ్ డంప్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు సింగరేణి మండల పరిధిలోని,భా జూమల్లాయిగూడెం, పాటి మీద గుంపు, ఎర్రబోడు, బోటి తండా, గేటు రేలకాయలపల్లి, చైత్రం తండా రేలకాయలపల్లి, నాన్ నగర్ తండా గ్రామపంచాయతీలో బుధవారం వైకుంఠధామాలు డంపింగ్ షెడ్డు, నర్సరీని పరిశీలించారు.

## ముఖ్యమంత్రి సాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సోమవారంపేట గ్రామంలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు .గ్రామానికి చెందిన మంకాల బాలరాజుకు 60 వేలు , శానగొండ మల్లేశంకు 60 వేలు , ఐరెడ్డి రేణుకకు 30 వేలు , మానాల రేణుకకు 30 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబాలకు అందించారు . పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్య సౌకర్యం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ప్రతిమ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినారు ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రారంభించినారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రతిమ ఆసుపత్రి వారి కోరగానే ఉచిత వైద్య శిబిరానికి ఏర్పాటుకు సహకరించిన ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలని ఆస్పత్రిలో కొన్ని ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నీటి సంఘం మాజీ చైర్మన్ కోట సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య కాంగ్రెస్ నాయకులు గుంటి సదయ్య కందుల సదాశివ్ కొత్త రెడ్డి మహేందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ కొమురయ్య రమణారెడ్డి జాగిరి కిషోర్ తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మఘామాస జాతరలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని మాండవ్య నది తీరాన మాఘ అమావాస్య జాతరలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో మల్లేశ్వర స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గంగాభవాని , మడేలేశ్వర స్వామి, రామప్ప ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారి దర్శనం చేసుకున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప జిల్లా మహిళా అధ్యక్షురాలు కామన్ వనిత సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్

# ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ కీలకం

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
-ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి: జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు..రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా ఫస్ట్ రెస్పాండర్స్ కు సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణి..చేశారు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమలో రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు/హోటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు నడిపే ఫస్ట్ రెస్పాండర్స్ కు సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణి.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ చాలా కీలకమని కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ఉపయోగించి ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలని సూచించారు. ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో మొదటగా స్పందిచేది ఆ పరిసరాల్లో ఉన్న వివిధ షాప్ లలో ఉన్న వారికి సి పి ఆర్ ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపడవచ్చు అనే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ వారు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లా డుతూ....ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని,ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమై నంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు. సోషల్ మీడియాలో చూసి ప్రమాధాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని దానివలన ఎక్కువ ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటాదాని దానికోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు/హోటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు నడిపే వారికి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇస్తున్నామని అంతే కాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సి పి ఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాల్లో, స్పృహ తప్పి పడిపోయిన సందర్భంగాల్లో, ఎండ దెబ్బ తగిలిన సందగర్బాల్లో,పాము కాటుకు గురైన సందర్బాలో, గుండె పోటు వచ్చిన సందర్బాలో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలనే అంశాలపిఎ వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ఐఎంఏసెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, మరియు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, ఇన్స్పెక్టర్లు రఫీక్ ఖాన్, ఎస్.ఐలు ఫస్ట్ రెస్పాండర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

**-రోడ్డు ప్రమాదాల నివరణపై**
**అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి**
**-పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి.**
**-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బుధవారంజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల న్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్



నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు. విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సా హకాలు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశంలో డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, మరియు డి సి ఆర్ బి ఎస్ బి సి సి ఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 3 నుండి 22 వరకు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2025 ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 22 వరకు జరగనున్నాయి ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి వివిధ డిపార్ట్మెంట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ తో సమన్వయ సమావేశము బుధవారం అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన జరిగినది పరీక్షల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ని పరీక్షల కన్వీనర్ బి నారాయణ కోరినారు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు వివిధ జిల్లా శాఖల అధికారులు తమ సహకారాన్ని కన్వీనర్ కోరినట్లుగా అందించాలని అధికారులను ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించే ఏర్పాటు చేయాలని పరీక్షలు సీసీ కెమెరాలు నిఘా నేతృత్వంలో జరుగుతున్నాయి కావున విద్యుత్ సరఫరా ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ఏదేని ఆరోగ్య సమస్య వచ్చినట్లయితే తక్షణమే వారికి చికిత్స ఏర్పాటు చేయాలని డిఎంహెచ్వో గారిని ఆదేశించారు ఫైర్ డిపార్ట్మెంట్ వారికి ప్రమాదాలు జరగకుండా కళాశాల యాజమాన్యాలకు సూచనలు చేయాలన్నారు ఆర్టీసీ అధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులను సకాలంలో చేరవేసే విధంగా వివిధ డిపో మేనేజర్లకు సూచన ఇవ్వాలని జగిత్యాల డిపో మేనేజర్ ను ఆదేశించారు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని జిల్లా పరీక్షల కమిటీకి సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి అగ్నిమాపక శాఖ అధికారి విద్యుత్ శక్తి ట్రాన్స్కో అధికారి పోస్టల్ డిపార్ట్మెంట్ డిఎంహెచ్వో మరియు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిర్లక్ష్యం అజాగ్రత్తతో వాహనాలు నడపటం వల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి కలెక్టరేట్, అక్కడ నుండి ఆర్‌టిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్‌ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్‌లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్‌పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామాజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరిలిస్తే వారిని బతికించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మధు, సిబ్బంది, ఆటో డ్రైవర్స్, యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి తదితరులున్నారు.

## వినియోదారులకు నిరంతరం సేవలందించాలి

**జిల్లా ఎస్ఈ ఇ. సాలియా నాయక్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వినియోగదారులకు నిరంతరం సేవలు అందించడంతోపాటు విద్యుత్ సరఫరాలో ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్ఈ ఇ. సాలియా నాయక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రాల్లోని విద్యుత్ భవన్లో బుధవారం సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి నోడల్ స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించి నఈ నేపథ్యంలో ఈ వేసవి కాలానికి సంబంధించి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షా సమావేశాన్ని జగిత్యాల సర్కిల్ నోడల్ అధికారి కె . తిరుమల్ రావు , సి.ఈ, ఐపీసీ రాక్ చేపట్టారు . ఈ సమావేశంలో జిల్లా ఎస్ఈ ఇ. సాలియా నాయక్ సమక్షంలో సర్కిల్ పరిధిలోని సంబంధిత సర్కిల్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో గత నవంబర్ 2024 నుండి ముందుగానే చేపట్టిన కార్యాచరణను ,పురోగతిలో ఉన్న పనులు, ఇంకను చేపట్టవల్సిన పనుల పై సమీక్షా నిర్వహించి మార్గ నిర్దేశనం చేశారు, జిల్లా పరిధిలో 13 , 33కెవి ఇంటర్లింకింగ్ పనుల్లో 8 పూర్తి అయినవి మిగతావి ఫిబ్రవరి 10 లోగా , ప్రతి సబ్ స్టేషన్ కి ప్రత్యామ్నాయ సరఫరా పనులు ఫిబ్రవరి 20 లోగా , అధిక లోడు ఉన్న 315 న్నియత్రికలకు గాను 201 పనులు పూర్తి అయినవి మిగితా పనులు ఫిబ్రవరి 10 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు , రానున్న వేసవిని దృష్టిలో ఉంచి 220కెవి జగిత్యాలలో రెండు అదనపు నూతన 132కెవి లైన్ల పనులు పూర్తి కూడా అయినవి , గోదూర్ సబ్ స్టేషన్ లో ప్రస్తుతం ఉన్న 31.5ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రదేశంలో 50ఎంవీఏ కెపాసిటీ గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ఛార్జ్ చేసి మరియు అదనపు నూతన 33 కేవి లైన్ గురించి 33కెవి బే లను నిర్మించినందుకు ట్రాన్స్కో అధికారులను సీ.ఈ అభినందించాడు , వినియోగదారులకు నిరంతర సర్వీసు చేసేలా ప్రతి ఉద్యోగి హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్‌పల్లి ఏ.డీ.ఈ లు , ఏ.ఈ లు అధికారులు పాల్గొన్నారు.



## విలీన గ్రామాల రికార్డులు అప్పగించాలికమీషనర్ చాహత్ బాజ్ పాయ్

కరీంనగర్ కార్పొరేషన్,(ప్రభాతవార్త):

కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు చింతకుంట, మల్కాపూర్‌లక్ష్మీపూర్, బొమ్మకల్, దుర్శేడ్ గ్రామపంచాయితీల రికార్డులను నిలిపివేసి, కరీంనగర్ నగరపాలక సంస్థకు అప్పగించాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం విలీనం చెందుతున్న కొత్తపల్లి మున్సిపాలిటీ కమీషనర్, సెక్షన్ అధికారులు, గ్రామపంచాయితి కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సీడీఎంఏ నియమించిన నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్లతో సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ లో ఇటీవలే విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు చేయాల్సిన పనులు, తీస్కోవాల్సిన జాగ్రత్తలు, కీలకమైన రికార్డుల తనిఖీ, స్వాధీనం, లావాదేవీల నిలిపివేత, మినిట్స్ పుస్తకాల నిలిపివేత తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విలీన గ్రామాపంచాయిలకు సంబంధించిన పరిపాలన వ్యవహారాల పై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... 5 విలీన గ్రామపంచాయతీలు, కొత్తపల్లి మున్సిపాలిటీ ల రికార్డులను ప్రభుత్వ ఆదేశాల మేరకు 6 వ తేదీలోగా నగరపాలక సంస్థ కు అప్పగించాలన్నారు.వాటికి సంబంధించి నగరపాలక సంస్థ కు చెందిన అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. సంబంధించిన అధికారులు విలీనం చెందుతున్న మున్సిపాలిటీ, గ్రామపంచాయితీల రికార్డులను పర్యవేక్షించి, విభాగాల వారిగా రికార్డులను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కొత్తపల్లి మున్సిపాలిటీ కి ప్రత్యేక అధికారిగా డిప్యూటీ కమీషనర్ స్వరూపరాణీ, అదనపు అధికారులుగా డీఈ లచ్చిరెడ్డి, ఏఓ శిరిషా, టీపిఎస్ రాజ్ కుమార్, చింతకుంట గ్రామంకు అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, అదనపు ఆఫీసర్లుగా ఏఈ సతీష్, ఏసి వెంకటేష్, ఆర్ఐ సంపత్, టీపిఎస్ తెజస్విని, మల్కాపూర్ గ్రామపంచాయతి కి సూపరింటెండెంట్ సునీల్ కుమార్, డీఈ శ్రీనివాస్, టీపిఎస్ తెజస్విని, సీనియర్ అసిస్టెంట్ నిఖిత, బొమ్మకల్ టీ. వేణు ఏసీపీ, డీఈ ఓం ప్రకాష్, జేఏఓ లక్ష్మీరాజం, ఆర్ ఐ కిష్టయ్య, దుర్శేడ్ సూపరింటెండెంట్ సంజీవ్ కుమార్, డీఈ అయూబ్ ఖాన్, టీపిఎస్ సధ్య లను నియమించినట్లు తెలిపారు. పంచాయతీ, మున్సిపాలిటీ లో మినిట్స్ పుస్తకాలతో పాటు రికార్డులను నిలివేసి నగరపాలక సంస్థ పేరుమీద కొత్త బ్యాంకు కాతాను తెరవాలని ఆదేశించారు. కార్యాలయం భవనాలకు కార్పోరేషన్ గా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగుల సేకరించి స్థిర చర ఆస్తులు, డిపాజిట్లు పెట్టుబడులు ప్రకటించి బదిలీ చేస్కోవడం, పన్నులు పన్నేతర పద్దులను పరిశీలించాలని ఆదేశించారు. అంతే కాకుండా పంచాయతీ లో కొనసాతున్న పథకాల వివరాల సేకరణ, చెల్లించాల్సి న పన్నులు, బిల్లుల వివరాలు, మూడేళ్ళుగా జారీ చేసిన భవన అనుమతులు, లేఅవుట్ వివరాలు సేకరించి బద్రపరచాలన్నారు. ఒక్క రికార్డు తప్పి పోకుండ జాగ్రత్తలు తీస్కోవాలని ఆదేశించారు. పంచాయతీ లలో మున్సిపాలిటీలో ఎలాంటి పేమెంట్స్ చేయకూడదని చెల్లించాల్సి న బిల్లులు ఉంటే నగరపాలక సంస్థ చూసుకుంటుందన్నారు. అన్ని వివరాలను,రికార్డులను ప్రభుత్వం ఇచ్చిన ప్రోఫార్మా ప్రకారం నగరపాలక సంస్థకు అంపగించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అన్ని కీలకమైన రికార్డులను గ్రామపంచాయతిలలో జాగ్రత్తగా పరిశీలన చేసి వాటిని సీజ్ చేసి ఒక్క రికార్డు తప్పిపోకుండ తగిన జాగ్రత్తలు తీస్కోవాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, ఎస్ఈ రాజ్ కుమార్, వేణు, గ్రామపంచాయతి అధికారులు, సిబ్బంది, నగరపాలక సంస్థ నియమించిన ప్రత్యేక అధికార సిబ్బంది పాల్గొన్నారు.




## ఆనాటి వాటాదారులు ఒక్క పార్టీ అయ్యారు

### అవినీతి, అక్రమాల్లో బీజేపి,బిఆరేస్ ఒక్కటే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):

బీజేపీ,టిఆర్ఎస్ పార్టీల అవినీతి అక్రమాలు వాళ్ళే స్వయంగా బట్టబయలు చేశారని ఆనాటి వాటాదారులు ప్రస్తుత ఎంపి బండి సంజయ్ కుమార్,మాజీ మేయర్ సునీల్ రావు ఒక్కటై ఒక్క పార్టీ అయ్యారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్ల బిఆర్ ఎస్ బిజెపితో అంటగాగి రెండు పార్టీలు కలిసి దోపిడీకి పాల్పడ్డాయని తాము ఆనాడు చేసిన ఆందోళనలు,విమర్శలు నేడు వాస్తవాలని వాళ్ళే ఒప్పుకుంటున్నారు నరేందర్ రెడ్డి అన్నారు.స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేకసార్లు కార్యక్రమాలు చేపట్టాం,అందుకు మీడియానే సాక్ష్యం అని స్మార్ట్ సిటీ పనుల నాణ్యత పై శాస్త్రీయ పనులపై చేసిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.మాజీ మేయర్ సునీల్ రావుతో కలిసి దోపిడీకి పాల్పడ్డ ఆనాటి ఎంపీ,ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేడు ఒకే పార్టీగా కలవడం ఇది ముందే ఊహించిందే అని ఎప్పటినుండో వల్ల చీకటి ఒప్పందం లో భాగమే ఇది అని నరేందర్ రెడ్డి వివరించారు.ఐలాండ్, పార్కుల అభివృద్ధి పనుల్లో భారీ దోపిడి జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలను ఎండగట్టిన సిటీ కాంగ్రెస్ ఎప్పుడో వీరి చీకటి ఒప్పందాలను బయట పెట్టిందని నరేందర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ కు రూ. 16 కోట్ల కేటాయించితే 16 గంటలు కూడా పని చేయలేదని ఆనాడు వాస్తవాలు మాట్లాడితే, టిఆర్ఎస్ కార్పోరేటర్లు సునీల్ రావుకు మద్దతుగా, తనపై విమర్శలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా నేడు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్న టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, స్మార్ట్ పనుల అక్రమాలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒప్పుకోవడం చూస్తే అవినీతి అక్రమాల్లో బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని స్పష్టమౌతుందన్నారు.నీతి నిజాయితీతో పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని స్పష్టమౌతుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ తో గెలవబోతుందన్నారు. ఈ సమావేశం గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్,తమ్మడి ఎల్లా,జీడీ రమేష్,కుర్ర పోచయ్య,దన్న సింగ్,అన్నపురం రమేష్, మహేష్,మెతుకు కాంతయ్య,మేరాజ్,షైనపా, భారీ, బషీర్, ఖలీల్, జమీల్,అశ్రఫ్, ఇమ్రాన్,షబానా,కవిత, మహాలక్ష్మి,పద్మపాల్గొన్నారు.



## టీబి ముక్త్ అభియాన్ పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

చిగురుమామిడి, (ప్రభాత వార్త)

భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీబి ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు టీబి ఫ్రీ గ్రామపంచాయతీ కాన్సెప్ట్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ మధుసూదన్ ,సూపరింటెండెంట్ ఖాజా మొయినుద్దీన్, ఎస్ టీ ఎస్ సదయ్య హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అందరూ ఈ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని చిగురుమామిడి మండలం లోని అన్ని గ్రామాలను టీబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి అందరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం ఉందని చెప్పారు. ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాను టీబి రహిత జిల్లాగా చేయడానికి జిల్లా క్షయ నివారణ విభాగం జనరల్ హెల్త్ స్టాఫ్ తో కలిసి కొత్త కేసులను గుర్తించేందుకు ఉన్న కేసులను సక్రమంగా మందులు వాడి ట్రీట్మెంట్ సక్సెస్ రేట్ పెంచేందుకు పి ఆర్ ఐ ఇన్స్టిట్యూషన్స్ తో కలిసి గ్రామాలలో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇదే విధంగా ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి వారి ద్వారా టీబి ఫ్రీ పంచాయతీలుగా చేయడానికి కృషి చేస్తామని ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రతినిధి ప్రభాకర్ తెలియజేశారు. ఇందులో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం...

మానకొండూర్, (ప్రభాతవార్త):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు ఎంపిక పట్ల మానకొండూరు కేంద్రంలో బుధవారం కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన పల్లె మీద బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్



మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కపల్లి పోలు ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేపట్టారు. టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలకపల్లి పోలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జాతి అభివృద్ధి కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం చేపడుతున్నారని తెలిపారు. మందకృష్ణ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల యావత్ మాదిగ బిడ్డలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ నాయకులు వాసాల భాను చందర్, కొండ్రా సంపత్,జీడీ శ్యాంసుందర్,,వెంకటస్వామి, రాపాక ప్రవీణ్, గసిగంటి సంపత్, చలిగంటి ఓదెలు, పార్నంది స్వామి, నూనె మల్లయ్య, రాజయ్య. మలయ్య, ఐలయ్య పాల్గొన్నారు

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్

కరీంనగర్,(ప్రభాత వార్త :


కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో తన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, పారిశుధ్య కార్మికులను ఇతర విధులకు కేటాయించరాదని ఆదేశించారు. టీఎస్ బిపాస్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్, టాస్క్ ఫోర్స్ లను పునరుద్ధరించాలన్నారు. ప్రజావాణికి వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులపై ప్రతివారం నివేదిక సమర్పించాలని తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నుల వసూలు పై దృష్టి పెట్టాలని, అందుకు కేటాయించిన సిబ్బంది సెలవు రోజులనూ విధులు నిర్వహించేలా చూడాలన్నారు. రాబోయే వేసవికాలంలో నీటి సరఫరాలో సమస్యలు లేకుండా ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, అన్ని విభాగాల ఇన్చార్జీలు పాల్గొన్నారు.



## క్యాన్సర్ పేషంట్.. చిరకాల.. చివరి కోరిక తీర్చరా.. తారకరామ.. ఓ తల్లి ఆవేదన..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సృష్టిలో పుట్టిన జీవి గిట్టక తప్పదు.. అనివార్యమైన ఈ విషయం గురించి మూడు కోట్ల జీవులలో ఒక్కరైన మానవుడు మాత్రమే చావు బతుకుల మధ్య ఊగిసలాడుతుంటాడు. తెలుగు రాష్ట్రాలలో తెలుగు చిత్ర పరిశ్రమల్లోని పలువురు హీరోల పట్ల యువతి, యువకులకు అనంత కోటి ఆశలు.. అభిమానం, వారిపై పెంచుకుంటు ఉంటారు. చిన్ననాటి నుండి స్వాతి అనే యువతి నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) అంటే అమెకు ఎంతో అభిమానం. ఆయన ఫ్యాన్స్ అంటూ గొప్పగా చెప్పుకుంటుంది. అలాంటి యువతి బ్లడ్ క్యాన్సర్స్ తో చావు బతుకుల మధ్య జూనియర్ ఎన్టీఆర్ను ఒకసారిగా చూడాలని, ఆయనతో చివరిగా ఒక మాట మాట్లాడాలని అనంత కోటి ఆశలతో ఆ యువతి తహతహలాడుతున్న సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ పట్టణానికి చెందిన స్వాతి గత కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్తో చావుతో పోరాటం చేస్తుంది. కొద్ది రోజులుగా తల్లి రజితతో అమ్మ.. నా అభిమాన నటుడు నందమూరి తారక రామారావును ఒక్కసారి ప్రత్యేక్షంగా చూడాలని చివరగా ఒక మాట మాట్లాడాలని ఓ తల్లితో మొరపెట్టుకోవడంతో, తల్లి రజిత బిడ్డ చివరి కోరిక తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసారు. నా కూతురు స్వాతి బ్లడ్ క్యాన్సర్తో పేషంట్గా ఉండి, చావు బ్రతుకుల మధ్య పోరాటం చేస్తున్నదని, ఒక్కసారి జూనియర్ ఎన్టీఆర్ను కలిసి చిరకాల చివరి కోరి నేరవేర్చుమంటుందని దయచేసి పెద్ద మనస్సుతో ఆ నటున్ని కలిపించండి అంటూ స్వాతి తల్లి రజిత రాసిన లేఖ, సామాజిక మాధ్యమాల్లో అది చదివిన వారిని కంటతడి పెట్టిస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గంలో జూనియర్ ఎన్టీఆర్కు వేల సంఖ్యలో అభిమానులు ఉన్నారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న ఈ అభిమాని స్వాతికి హైద్రాబాద్లో ఒక్క నిమిషం సమయం ఇవ్వాలని జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘాలు చేతులెత్తి వేడుకుంటున్నాయి.



## జర్నలిస్టుల ఇండ్ల పరిష్కారం కాకపోతే ఉద్యమం తప్పదు-- జర్నలిస్టులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జర్నలిస్టుల ఇండ్ల సమస్యపై ప్రభుత్వం కాలయాపన చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా జర్నలిస్టులు హెచ్చరించారు. హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై మరో ఉద్యమం తప్పదని వివిధ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాలు హెచ్చరించాయి. మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ హుజురాబాద్ లోని ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎంతో కష్టపడి సాధించుకున్న నివేషన స్థలాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే చొరవ చూపి వారికి పూర్తిస్థాయిలో ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారికి అండగా ఉంటామని, వారితో పాటు కలిసి నిరసనలో పాల్గొంటామని అన్నారు. జర్నలిస్టుల నిరసనకు బిఆర్ఎస్, బిజెపి వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఎం లతో పాటు ప్రజాసంఘాలు మద్దతు పలికాయి. అనంతరం కేసీ క్యాంపు కు బైకు ర్యాలీ ద్వారా వెళ్లి ఆర్డీవో ఏఓ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ, టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సూద్, జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, బొద్దు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్, పిల్లల సతీష్, గుడూరు కొండల్ రెడ్డి, సురుకంటి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక, బిఆర్ఎస్ నాయకుడు గందే శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, సందుపట్ల జనార్ధన్, పొడిశెట్టి వెంకటరాజం, మర్త రవీందర్, విష్ణుదాస్ గోపాలరావు, బత్తుల మనోజ్ తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. కాగా శనిగరపు బాబ్జి కళాబృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.



## డిటిఎఫ్ జమ్మికుంట మండల నూతన కమిటీ ఎన్నిక

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

డిటిఎఫ్ జమ్మికుంట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక జమ్మికుంట బాలుర హైస్కూల్ నందు డిటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు ఏభూషి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని, ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకపోతే పరిపాలన కొనసాగదని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే పెండింగ్ లో ఉన్న 5 డిఎ లను విడుదల చేయాలని, అలాగే పిఆర్సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే పిఆర్సి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారిగా డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి, జమ్మికుంట జోన్ బాధ్యులు ఏబుషి శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ యం. సదానందం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి. వేణుమాధవ్, ఎస్ఏ ఇంగ్లీష్ యుపిఎస్ మాచనపల్లి ప్రధాన కార్యదర్శిగా వి. రాజేందర్, ఎస్ఏ సోషల్ జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి ఉపాధ్యక్షులుగా పి. చంద్రశేఖర్, ఎల్. సంపత్, ఎస్. రాగిణి, కే. వెంకట్ రెడ్డి, కార్యదర్శులుగా టి. హరీష్ కుమార్, జే. వేణుగోపాల్, డి. దేవేందర్, ఏ. తిరుపతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కే. సంపత్, సభ్యులుగా రాజు, అశోక్, జిల్లా కౌన్సిలర్లు గా సదానందం, రాజిరెడ్డి, నరహరి ఐలయ్య, శ్రీనివాస్, జయప్రద రాజయ్య లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఇల్లందకుంట డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్. సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు, జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సదానందం, సీనియర్ కార్యకర్తలు చంద్రమౌళి, ఉమా తదితరులు పాల్గొన్నారు.



## గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా వీర్ల రమేష్ ఎన్నిక

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా వీర్ల రమేష్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గుమస్తాల సంఘం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో వీర్ల రమేష్ అధ్యక్షుడి గా గెలుపొందారు. గౌరవ అధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, ముఖ్య సలహాదారుడుగా పోశాల వెంకన్న, అధ్యక్షుడు వీర్ల రమేష్, ఉపాధ్యక్షుడుగా పొనగంటి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుర్రం నవీన్ కుమార్, కార్యదర్శి గజ్జి గోపి, కోశాధికారి ఎండి. సజ్జత్ పాషా, కార్యవర్గ సభ్యులుగా మహేష్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. నా గెలుపుకు సహకరించిన పోశాల వెంకన్న కు నూతన అధ్యక్షుడు వీర్ల రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## వ్యవసాయ కార్మికులకు ఆటో భద్రత ప్రమాదాలపై అవగాహన -- సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు క్రాస్ వద్ద సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బందితో వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి ట్రాలీ ఆటోలలో తిరిగి వస్తున్న సుమారు వందమంది కూలీలను ఆపి ఆటోలలో ప్రయాణం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన చేశారు. ఇటీవలి సంఘటనలో



గూడూరులో ఒక విషాద ప్రమాదం జరిగింది. ఇక్కడ వ్యవసాయ కార్మికులను తీసుకువెళ్తున్న ఆటో ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిగా జరిగిన ప్రమాదం విజువల్స్ ను కూలీలకు చూపించారు. ఈ ప్రమాదం ఒక ప్రాణాంతకానికి దారితీసిందని, పది మంది గాయపడ్డారని, ముగ్గురు కార్మికులు పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. వ్యవసాయ కార్మికుల భద్రత గురించి ఆందోళన చెందుతున్న సిఐ హరికృష్ణ ఆటోలలో రద్దీ ప్రమాదాల గురించి హెచ్చరిక జారీ చేశారు. బస్సు డ్రైవర్లు, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలకు కట్టుబడి ఉండటం ద్వారా కార్మికుల ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యవసాయ కార్మికులు పనికి వెళ్ళేటప్పుడు వారి భద్రతను నిర్ధారించవచ్చు అని సిఐ సూచించారు. అదే విధంగా ట్రాలీలలో, ఆటోలలో, కూలీలను తీసుకువెళ్లినట్లయితే డ్రైవర్లు, ఓనర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హరికృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుబుక్ కలిగి ఉన్న ప్రతి రైతు బ్యాంక్ ఖాతాలో డిబిటి విధానంలో రైతు భరోసా

-- జమ్మికుంట వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

యాసంగి 2024-25 కి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పంట పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ. 6000 చొప్పున పట్టాపాసుబుక్ ఉన్నా ప్రతి రైతుకు వారి బ్యాంకు ఖాతాల్లో డీబీటీ విధానంలో జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. రైతు భరోసాలో నమోదు చేసుకోవటానికి 31.01.2025 చివరి తేది అని ఆయన తెలిపారు. గత సంవత్సర కాలంలో కొత్తగా భూమి పట్టాపాస్ బుక్ పొందిన రైతులు తమ యొక్క పట్టాపాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ నంబర్ జిరాక్స్ కాపీలతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు వేదికల్లో అందజేయాలని సూచించారు.

# బకాయిలను చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్‌ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, మహిళా సమాఖ్యలలో దీర్ఘ కాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమ్మోదైన క్లైయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను



సంఘాలలో చేర్పి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సంపత్, డిఎంసిడి సతీష్ బాబు, శ్రీనిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శాపంగా మారుతున్న విజిలెన్స్ విధానాలు

**గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయని, విజిలెన్స్‌కు వెళ్లిన కేసులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక సంవత్సరాల తరబడి కార్మికులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని, సింగరేణి విజిలెన్స్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ అన్నారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సంఘం సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ డిపార్ట్మెంట్ పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారితనంగా లేకపోవడం ఆక్షేపించాల్సిన విషయమని తెలిపారు. కార్మికుల వారసులు ఎలాంటి తప్పు చేయకపోయినప్పటికీ రికార్డులలో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకుని వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. కార్మికులు విజిలెన్స్‌కు పోయిన కేసుల విషయమై ఎవరిని సంప్రదించాలో దిక్కుతోచని పరిస్థితి ఉందని, జిఎంని అడిగిన, పర్సనల్ డిపార్ట్మెంట్స్ అడిగిన మాకు సంబంధం లేదని, విజిలెన్స్ వాళ్ళకే అన్ని తెలుసునని, వారిని కలవండని దొంక తిరుగుడు జవాబిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కార్మికుల పిల్లల ఒపికకు పరీక్ష పెట్టకుండా కేసుల పురోగతిని తెలిపే బాధ్యతను ఒక సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసుల పురోగతిపై బాధితులకు వివరించడానికి, వారికి మనోధైర్యం కల్పించడానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్‌పై కార్మికుల పిల్లలు చేస్తున్న నిరసనలను తాము పూర్తిగా బలపరుస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాలు విజిలెన్స్ పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఈ.నరేష్, ఐ.రాజేశం, ఎం.కొమరయ్య, కొండ్ర మొగిలి, అఫ్జల్ తదితరులున్నారు.

# ఉపాధ్యాయురాలు వీణవాణ విచారణకై డీఈఓ ఆదేశం

జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఊకంటి వీణవాణి విధుల నిర్లక్ష్యం పైన, నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విషయమై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదు పైన ఆర్జేడి వరంగల్ ఆదేశాలు ఇవ్వగా, ఇందుకు సంబంధించి జరిగిన సంఘటనపై పునః విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించగా ఆర్ జె డి ఆదేశాల ప్రకారం ప్రధానోపాధ్యాయులు, జెడ్పిహెచ్ఎస్, రాఘవపూర్ విచారణ అధికారిగా (ఎంక్వయిరీ ఆఫీసర్ గా) నియమిస్తూ డిఈఓ, పెద్దపల్లి ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి విచారణ పూర్తికాగానే సంబంధించిన ఎంక్వయిరీ రిపోర్టును అనుసరించి వడ్కాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయురాలు ఊకంటి వీణావాని పై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఈఓ పెద్దపల్లి తెలిపారు.

# వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి

**జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బాల్యవివాహాలు, బాల కార్మికులు, మైనర్లకు లైంగిక వేధింపులు, పిల్లలను ఇతర రకాల వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు తెలిపారు. రేగడిమద్దికుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, బాలల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మైనర్ ప్రేమ వివాహాలు, మొబైల్ వాడకం వల్ల పిల్లలకు జరుగుతున్న నష్టాలను వివరిస్తూ చిన్నతనం నుండి పుస్తక పఠనం వంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గనులలో రక్షణ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3, జిడికె 2, 2ఎ, జిడికె 11ఎ గనుల్లో, ఒసిపి 5లో రక్షణ చర్యల గురించి మొదటి, రెండవ షిఫ్ట్‌లలో సిప్ ఆపరేటింగ్ ప్రొసిజర్లను సంబంధించిన భూగర్భ, ఉపరితల గనులలో జరిగే ప్రమదాల నివారణ చర్యల గురించి ఉద్యోగులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఓపెన్‌కాస్ట్, అండర్ గ్రౌండ్ గనులలో జరిగే ప్రమాదాలను నివారించుటకు, వాటిని అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఉద్యోగులకు వివరించారు. ప్రమాదాలను అరికట్టి ప్రమాద రహితంగా ముందుకు సాగాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి సాధించేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల రక్షణ అధికారులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లేష్, ఇక్బాల్ షరీఫ్ తదితరులున్నారు.

# ఏఐటియుసి నాయకుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ అస్వస్థతకు గురి కాగా బుధవారం గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో ఆయనను ఎఐటి యుసి నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, కన్నం లక్ష్మి నారాయణ, ఎవిఎస్ ప్రకాష్, ఏరియా ఆసుపత్రి ఏఐటియుసి ఇన్‌ఛార్జి దాసరి అనిల్ తదితరులున్నారు.

# ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ నుంచి కుంభ మేళాకు వెళ్లే వారికి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రామగుండం రైల్వే స్టేషన్ మాస్టర్‌కు బుధవారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా ట్విట్టర్ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి, దక్షిణ మధ్య రైల్వే అధికారులకు, ప్రధాన మంత్రి కార్యాలయం, రైల్వే ఫిర్యాదుల విభాగం, సంబంధించిన ప్రధాన అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ తరుపున విజ్ఞప్తి చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో పన్నెండేళ్లకు ఒకసారి జరిగే కుంభమేళా చివరి సారి 2013లో జరిగిందని, అప్పట్లో 20 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేసినట్టు అంచనా వేయడం జరిగిందని, కానీ ఈసారి అంతకు మించి వస్తారని భావిస్తున్నారని తెలిపారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా 123 దేశాల నుంచి ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంచనాతో యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ఈ క్రమంలో పలు ప్రాంతాల నుంచి రైల్వే సైతం ప్రత్యేక రైళ్లు నడుపుతోందని, తెలంగాణ నుంచి రామగుండం మీదుగా కూడా మరిన్ని ప్రత్యేక రైళ్ల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రత్యేక రైళ్ల షెడ్యూల్ ట్విట్టర్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.

# ధరలు పెంచి దోచుకుంటున్నారు

కారేపల్లి : జనవరి 29 ప్రభాతవార్త: మద్యం ను ఎంఆర్పీ ధరకు అదనంగా రూ.20 పెంచి విక్రయాలు చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామంలోని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయటానికి వచ్చిన ఆటోను మాణిక్యారం గ్రామస్తులు బుధవారం అడ్డుకున్నారు. మద్యం షాపులు వారు పేదలను పీడిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయిస్తామని అగ్రిమెంట్ రాస్తే తప్ప మద్యం ఆటోను వదిలేదిలేదని గ్రామస్తులు భీష్మించుకుకూర్చున్నారు.

# కంటి పరీక్ష శిబిరం విజయవంతం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. ఇెరిజియంకు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి షర్మిల, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడిన దాంట్లో తప్పేముంది

...బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అవార్డ్ ల విషయంలో మాట్లాడిన మాటలు వాస్తవేమని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గద్దర్ విషయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలు నిజమేనని, నిజాలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కి మింగుడు పడటం లేదని అందుకే కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారన్నారు. గద్దర్ మాజీ నక్సలైట్ అన్నది,వేలాది మంది పేద బిడ్డలను అడవి బాట పట్టించి వారి తల్లులకు కడుపు కోత మిగిల్చిన వ్యక్తి గద్దర్ అని అన్నారు అనేక మంది సిద్ధాంతం కోసం పనిచేస్తున్న బీజేపీ నాయకులను ఆనాడు గద్దర్ హత్య చేసి వారి కుటుంబాలకు తీరని క్షోభకు గురి చేసారని, ఆరోపించారు అటువంటి వ్యక్తికి పద్మ అవార్డ్ ఎలా ఇస్తారో కాంగ్రెస్ పార్టీ చెప్పాలని, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నే గద్దర్ నక్సలైట్ గా మారాడని, ఆనాడు అనేక కేసులు పెట్టిన మీ ప్రభుత్వమే ఈనాడు అవార్డ్ ఇవ్వమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు అవార్డు ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను పక్కన పెట్టి, ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతుందని అన్నారు. బండి సంజయ్ కుమార్ మీద అవాకులు



చెవాకులు మాట్లాడితే కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్, ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ తలుచుకుంటే ఏ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా రోడ్ల మీద తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డు కుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్, మాజీ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్ల నాయకులు మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, పట్టణ నాయకులూ అనూష్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన లైన్స్ క్లబ్

చొప్పదండి ప్రభాతవార్త



నిరుపేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ ను పంపిణీ చేశారు

ఈ మేరకు లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ భవన్ లో ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ మోర భద్రేశం పేద విద్యార్థినిల అవసరార్థం వారి కి 3 సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి పర్మనెంట్ ప్రాజెక్టు ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ద్వారా పేద వ విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం కార్యదర్శి, కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్ లయన్స్ క్లబ్ కార్యదర్శి మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, చింతల రవి, సభ్యులు తొడుపునూరి లక్ష్మయ్య,నలుమాచు సుధాకర్, మాదూరి శ్రీనివాస్, కొల్లూరి ఆంజనేయులు, తాటిపెల్లి అంజయ్య, కోడూరి కృష్ణ మూర్తి, సిరిపురం రాజు,బొల్లం సాంబమూర్తి, పిట్టల వెంకటేష్, తాటిపెల్లి శివ కుమార్, రాజేశం(తుకారాం), తాళ్ళపెల్లి కనకయ్య పాల్గొన్నారు

# హరే రామ హరేకృష్ణ భక్తబృందం ఆధ్వర్యంలో శ్రమదానం

**గంగాధర.. ప్రభాత వార్త**



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో స్వయంబు వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రాంగణం లో గర్శకుర్తి హరే రామ హరే కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం న్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అలువాల పర్శరాం. చిందాం శ్రీనివాస్.చిందాం సునీత.హరే రామ హరే కృష్ణ. భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు

# గురుకులంలో బాలికలకు వైద్య పరీక్షలు

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలోని బాలికలకు వైద్య పరీక్షలను నిర్వహించారు బుధవారం మండల వైద్యాధికారి కీర్తన ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది హెచ్ బి పరీక్షలను నిర్వహించారు మందులను అందజేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ ఆసుపత్రి ఎస్ హెచ్ ఓ వెంకటస్వామి ఎం ఎల్ హెచ్ పి సమత స్టాఫ్ నర్స్ స్వాతి ఏఎన్ఎం సునీత ఆశ వర్కర్లు పద్మ స్వరూప సిబ్బంది పాల్గొన్నారు



# మల్యాల లో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



**మల్యాల, ప్రభాతవార్త** ఎస్సీల వర్గీకరణ పై గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు అందజేయడం పై హర్షిస్తూ పలువురు బుధవారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలవాల సంజీవ్, నాయకులు మల్యాల ఈశ్వర్, శనిగరపు తిరుపతి , తొతేటి బాబు, శనిగరపు తిరుపతి చిన్న దుర్గయ్య దిలీప్ మునుగోరి నివాస్ పోడేటి గంగారాం పాల్గొన్నారు

# గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య చొప్పదండి ప్రభాతవార్త ప్రజా యుద్ధనౌక ప్రజా నాయకుడు గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ఎన్ని సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కున మల్ల చంద్రయ్య అన్నారు మేరకు చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గద్దర్ సామాజిక సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చారని అన్నారు తెలంగాణ ఉద్యమంలో ముందుండి రథసారధిగా ఉద్యమాన్ని నడిపించారని ఆయన పాటలతో ఉద్యమం తారాస్థాయికి చేరిందని అన్నారు గద్దర్ చేసిన కృషికి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

చొప్పదండి వార్త

# 6 వార్డులోని సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి



**చొప్పదండి ప్రభాతవార్త** మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో డ్రైనేజ్ సిసి రోడ్లు వీధి దీపలు సరిగా లేకపోవడం వలన వార్డ్ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు కు పలువురు వార్డువాసులు వినతి పత్రాన్ని అందజేశారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన వార్డ్ ప్రజలు దోమల బెడద తో అనారోగ్యల పాలవుతున్నారని అన్నారు కొద్ది సంవత్సరాల కింద అభివృద్ధి పథకాల పేరుతో శిలా పలకం కూడా నిర్మించాలని కానీ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఎల్ ఎల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలూరి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి అజయ్ బాబు,చిట్టిపాక విక్రమ్, పాలూరి లిఖిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత పురుగుల మందుపై రైతులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో నిషేధిత పురుగుల మందులపై చొప్పదండి జూలపల్లి మండలాల రైతులకు అవగాహన కల్పించారు భారత సుస్థిర వ్యవసాయం సంస్థ .వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఎరువుల పురుగు మందుల డీలర్స్ కి నిషేధిత పురుగు మందుల పైన అవగాహన ,సమగ్ర భూ సంరక్షణ, సహజ జీవవసాల సంరక్షణ పురుగు మందు డీలర్స్ కి అత్యంత విష పురుగు మందులు రెండు రకాల పురుగు మందులు వాడటం పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ ప్రియాదర్శిని , పి యు ఎం నిఖిత, ఏపీ యు ఎం మాధవి, ఏపీ యుఎమ్ రామారావు , మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ విస్తరణ అధికారులు రమ్య జోష్ణ తాళ్లపల్లి సాయి ప్రసన్న పలువురురైతులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫీ. యూనియన్ అధ్యక్షునిగా మాచర్ల శ్రీనివాస్

*గంగాధర..ప్రభాత వార్త*

గంగాధర మండలం లోని ఫోటో మరియు వీడియో గ్రాఫీ యూనియన్ ఎలక్షన్ బుధవారం రోజున నిర్వహించారు.గంగాధర మండల ఫోటో వీడియో గ్రాఫీ యూనియన్ అధ్యక్షుడు గా మాచర్ల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యాక్షుడి గా బోన్గాని ప్రసాద్. కోశాధికారి గా గుజ్జుల రవి. కార్యదర్శి గా బొమ్మకంటి మధుకర్. సంయుక్త కార్యదర్శి గా రొండి దిలిప్. ను ఎన్నుకోవడం జరిగింది

# అంగరంగ వైభవంగా మాఘమాస్య జాతర

**- వివిధ ప్రాంతాల నుంచి భారీగా పోటెత్తిన భక్తజనం**

**- అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు**

కొనరావుపేట, ప్రభాతవార్త:





కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి, నాగారం గ్రామాల్లో మాఘమాస్య జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఈ మాఘమాస్య జాతర కన్నుల పండుగగా జరిగింది. జాతర మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తజన పోటెత్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు నిజామాబాద్ జిల్లా నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. సుమారు 50వేలకు పైగా భక్తులు ఈ జాతరను దర్శించుకున్నారు. భారీగా భక్తులు తరలి రావడంతో జాతరలో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అయితే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల కోసం జాతర వద్ద వైద్య శిబిరాలు, నీటి వసతి, అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ చేయించారు. కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు, మాజీ జడ్పిటిసి చెన్నమనేని శ్రీకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, బిజెపి, బిజెవైఎం అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ తదితరులు జాతరను సందర్శించి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఏఈవోలు గుట్ట శ్రావణ్, బ్రాహ్మణగారి శ్రీనివాస్, డిఈ మహిచార్రెడ్డి, ఎఈ రామకృష్ణా రావు, ఆలయ పర్యవేక్షకులు ఎవెంకట ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ నూగూరి నరేందర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

# యూట్యూబ్ ఫోక్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



యూట్యూబ్ ఫోక్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ తొగరి కరుణాకర్ ను, ప్రధాన కార్యదర్శిగా తాండ్రల తిరుపతి, ఉపాధ్యక్షులుగా తాళ్లపెల్లి నాగరాజు, నాగం మురళి, కోశాధికారిగా అర్సం తిరుపతి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శేఖర్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఫోక్ ప్రొడ్యూసర్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ యూట్యూబ్ రంగంలోనే అధికంగా ఛానల్ లు రాజన్న సిరిసిల్ల జిల్లా లో ముఖ్యంగా వేములవాడ నుండి అధికంగా ఉన్నాయని, షూటింగ్ సమయంలో చిన్న అవంతరాలు ఎదురవుతున్నాయని, వాటిని వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ప్రొడ్యూసర్ లకు లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, తనవంతు బాధ్యతగా ప్రతి సభ్యులకు ఇన్సూరెన్స్ అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ కళకు పుట్టినిల్లు అయినా వేములవాడ నుండి ప్రపంచ ప్రాఖ్యత కళాకారులు మిద్దె రాములు అలాగే సి. నారాయణ రెడ్డి ఇదే వేములవాడ నుండి తమ కళను ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, షూటింగ్ సమయంలో ఏదైనా సమస్య వస్తే ముందుండి పరిష్కారం చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గ సభ్యులకు తోటి ప్రొడ్యూసర్ లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ లు ఎండి. రఫీక్, రంగు అనిల్, నాగం పర్శరాం, దెబ్బ ప్రశాంత్, బాలశేఖర్, దుర్గం మహేష్, అల్లే గణేష్, రాజ గంగయ్య, ప్రశాంత్, మిద్దె వినీత్, దేవరాజ్, సత్యలింగం, నాగం గణేష్, జక్కని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి లక్ష విరాళం ఇచ్చిన చీకట్ల మొండన్న

మొండన్నను సన్మానించిన గౌడ సంఘం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం ఓదెల గ్రామ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ముందుండి పని చేసిన చీకట్ల మొండయ్య కు రోడ్డు వెడల్పు కార్యక్రమానికి సహకరించిన పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు ఇందులో భాగంగా బుధవారం శివాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్యకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డికి, సింగల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా చీకట్ల మొ్నండయ్య మాట్లాడుతూ శివాలయం అభివృద్ధి కోసం నా వంతు సహకారంగా లక్ష రూపాయల విరాళం ఇవ్వడమే కాకుండా ఆలయ అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మీ అందరి సహకారం ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు నాగపురి రవి ఎల్లమ్మ గుడి చైర్మన్ ఐలి స్వామి ఉపాధ్యక్షులు ముంజల మహేందర్ కార్యదర్శి చింతల పరశురాం నాగపురి పెద్ద రవి ముంజల మధు నాగపురి సంతోష్ పోతుగంటి మహేష్ కోటగిరి స్వామి మోటపోతుల రాములు నాగపురి పచ్చిమట్ల స్వామి పోతుగంటి వెంకటేష్ కాసరపు రాజు భూసారపు రాకేష్ ఇతర గౌడ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## పీఎం కుసుమ్ సోలార్ ప్లాంట్ ప్రభుత్వ భూముల పరిశీలన

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలములోని ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో బుధవారం రోజున పీఎం (ప్రధాన మంత్రి) కుసుమ్ కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం గురించి స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా రెండు గ్రామాల్లోని ప్రభుత్వ బీడు భూములను డి ఆర్ డీవో (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి) వుప్పుల శ్రీధర్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీఓ బాసం మధుసూదన్ గార్లు పరిశీలన చేసినారు. ఈ కార్యక్రమంలో డీపీఎం చింతల ప్రవీణ్, ఏపీఎం మట్టెల సంపత్, రెవెన్యూ పరిశీలకులు ఆర్ ఐ అరుణ్ కుమార్, సర్వేయర్ బాల మురళి కృష్ణ, సీసీ వెంకట మల్లు తదితరులు పాల్గొన్నారు. సౌర శక్తిని మరింత అందుబాటులోకి తీసుకురావటానికి ఈ కుసుమ్ యోజన సబ్సిడీ పథకాన్ని త్వరలో ప్రారంభించబోతున్నారు. రైతులకు సౌర శక్తిని ప్రోత్సాహించటానికి, విద్యుత్ ఖర్చులను తగ్గించటానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సబ్సిడీ పథకం ఇది.

# వేములవాడ వార్త

## ఘనంగా లొంక హనుమాన్ జాతర

చందుర్తి జనవరి 29 ప్రభాతవార్త:



చందుర్తి మండలం తిమ్మాపూర్ నర్సింగాపూర్ గ్రామాల మధ్య ఆటవి ప్రాంతంలో వెలిసిన శ్రీలోంక వీర హనుమాన్ జాతర బుధవారం ఘనంగా, అత్యంత వైభవంగా జరిగింది, ప్రతి సంవత్సరం మాఘా అమావాస్య రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఈ జాతర కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు,

## ఘనంగా శ్రీ సీతారాముల స్వామి జాతర

**-భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం**

చందుర్తి జనవరి 29 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతారామస్వామి వారి జాతర బుధవారం అత్యంత ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం మాఘా అమావాస్య రోజున జాతర ఘనంగా జరుగుతుంది, ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు, ఈ జాతర కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నాయకులు నాగం రాజ మల్లయ్య, అమర బండ రాజు, మద్దిరాల ప్రవీణ్, నాగం గణేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుపాక ఖమ్మం నుంచి సుద్దాల, పల్లిముక్త నాగారం గ్రామాల మీదుగా మర్తన పేట వరకు ఉన్నటువంటి రోడ్డు నిర్మాణం, మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయని ప్రభాకర్ రెడ్డి, అప్పల నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల బాల్రెడ్డి, భాస్కర్ రావు, రవి, శ్రీనివాస్ తదితరున్నారు.



# పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలి

**-గడిచిన సంవత్సర కాలంలో 64 కేసులలో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు**

**-నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పీ.పీలను అభినదించిన ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయ తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ లో సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్దతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నూతన చట్టాలను అమలులో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను నివృత్తి చేశారు. గడిచిన సంవత్సర కాలంలో 64 కి కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం కృషి చేసిన పీపీలు అభినందించి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు రఘు చందర్ రాములు, రంగారెడ్డి మరియు సి.ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు




# మంత్రి శ్రీధర్ బాబు చొరువతో నిధులు మంజూరు

**టి టి యాదవ్**

రామగిరి - ప్రభాతవార్త:

ప్రభాతవార్త రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చోరవతో మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాలలో టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తులు, అభివృద్ధి పనులు కోసం రూ 47.15 లక్షల నిధులు మంజూరు అయినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని మండలంలోని శ్రీపాద కాలనీకి రూ 2.5 లక్షలు, ముత్తారం మండలంలోని మచ్చుపేటకు (బగుల్ల గుట్ట)రూ 12 లక్షలు, కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటకు రూ 9.5 లక్షలు, రామగిరి మండలంలోని రాజాపూర్ కు రూ 5.40 లక్షలు, లద్నాపూర్ కు రూ 6.30 లక్షలు, గొల్లపల్లి కి రూ 1.70 లక్షలు, సుందిళ్లకు రూ 3.5 లక్షలు, రామయపల్లికి రూ 4.16 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ ప్రాం తఅభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న శ్రీధర్ బాబుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న పనులను త్వరలోనే ప్రారంభించినట్లు వివరించారు.



# మంథని వార్త

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం పొందుటకు 2025 మార్చి 31 వ తేదీలోగా సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కోరారు. ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60,000 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఆర్.జి3 ఏరియా లో పర్యటించిన పర్యావరణ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం రామగుండం3 ఏరియాలో పర్యటించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా రామగుండం3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారిని శాలువాతో సత్కరించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు రామగుండం1,2,3 మరియు భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా ఏరియాలలో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, రామగుండం1,2,3, భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

21డే లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నాయకులుసుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో జరిగిన కల్వచర్ల గ్రామానికి చెందిన పేపర్ ఏజెంట్ ఎరవేనా శ్రీకాంత్ అంజలి కుమారునీ 21డే కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎనగంటి రాజు, మాజీ వార్డు మెంబర్ ఓజ్జమోహన్, ఐఎన్టీయూసీ అసంఘటిత సెంట్రల్ సెక్రటరీ ఉడుత శంకర్ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఏపీఏ ఏరియా లో పర్యటించిన పర్యావరణ జీఎం

రామగిరి ప్రభాతవార్త:



సింగంరేణి సంస్థ కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం ఏపీ ఏ ఏరియాలో పర్యటించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏపీఏ ఏరియాలో పర్యటించిన సంద ర్భంగా జి.యం. కార్యాలయంనందు ఏపీఏ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు రామగుండం1,2,3 మరియు ఏపీ ఏ ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా ఏరియాలలో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై యాదయ్య, డీజీమ్ పిడి సుధాకర్,పర్యావరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## 21డే లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

రామగిరి, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో జరిగిన కల్వచర్ల గ్రామానికి చెందిన పేపర్ ఏజెంట్ ఎరవేనా శ్రీకాంత్ అంజలి కుమారునీ 21డే కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎనగంటి రాజు, మాజీ వార్డు మెంబర్ ఓజ్జమోహన్, ఐఎన్టీయూసీ అసంఘటిత సెంట్రల్ సెక్రటరీ ఉడుత శంకర్ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ నుంచి కుంభ మేళాకు వెళ్లే వారికి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రామగుండం రైల్వే స్టేషన్ మాస్టర్‌కు బుధవారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా ట్విట్టర్ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి, దక్షిణ మధ్య రైల్వే అధికారులకు, ప్రధాన మంత్రి కార్యాలయం, రైల్వే ఫిర్యాదుల విభాగం, సంబంధించిన ప్రధాన అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ తరుపున విజ్ఞప్తి చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో పన్నెండేళ్లకు ఒకసారి జరిగే కుంభమేళా చివరి సారి 2013లో జరిగిందని, అప్పట్లో 20 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేసినట్టు అంఛనా వేయడం జరిగిందని, కానీ ఈసారి అంతకు మించి వస్తారని భావిస్తున్నారని తెలిపారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా 123 దేశాల నుంచి ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంఛనాతో యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ఈ క్రమంలో పలు ప్రాంతాల నుంచి రైల్వే సైతం ప్రత్యేక రైళ్లు నడుపుతోందని, తెలంగాణ నుంచి రామగుండం మీదుగా కూడా మరిన్ని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రత్యేక రైళ్ల షెడ్యూల్ ట్విట్టర్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.

## గంగిపల్లిలో చెక్కుల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 8 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ నేతలు ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చలిగంటి సంపత్, సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్ రావు, మండల యూత్ ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, యూత్ అధ్యక్షులు రవి గౌడ్, ఏఎంసి డైరెక్టర్ రవి గౌడ్, రెడ్డి రమేష్, బొడ్డు నరేష్, ఐలయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## 108 వాహనం, బైక్ ఢీకొన్న అసిస్టెంట్ లైన్మెన్ తీవ్ర గాయాలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రధాన రహదారిపై 108 వాహనం, బైక్ ఢీకొన్న సంఘటనలో విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్మెన్ బుర్ర కిషన్ కు తీవ్ర గాయాలైనట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామ అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బుర్ర కిషన్ విధుల్లో భాగంగా తన బైక్ పై మానకొండూరు నుండి పచ్చునూర్ వైపుగా వెళుతుండగా ప్రభుత్వ 108 వాహనం జమ్మికుంట నుండి మానకొండూరు వైపుగా కరీంనగర్ వెళ్తుండగా అన్నారం గ్రామ ప్రధాన రహదారి అయిన ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న కిషన్ కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు కరీంనగర్ హాస్పిటల్ తరలించారు. కిషన్ పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. కిషన్ కు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ చర్యలు

**తహసీల్దార్ వరందన్**

గొల్లపల్లి ప్రభాతవార్త :





ప్రభుత్వభూములు, స్థలా ల్లో ఆక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎంతటి వారిపైనైన క్రిమినల్ కేసులు తప్పవని తహసీల్దార్ వరందన్ హెచ్చరించారు. తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో తాసిల్దార్ వరందన్ మాట్లాడుతూ మండల కేంద్రం తో పాటు మండలం లోని ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులం దాయని దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఆలాంటి వారి పైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు అలాంటి వారి మాటలు మోసపోవద్దని హెచ్చరించారు అలాంటి వారి సమాచారం ఇస్తే వారి పైన కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇతర ప్రాంతాలలో నిర్మాణాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. అనంతరం 735 సర్వే నెంబర్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆర్ ఐ అనూష తో కలిసి పరిశీలించారు నిర్మాణం చేస్తున్న వారిని వివరాలు అడగడంతో పొంతన లేని సమాధానం చెప్పారు నిర్మాణాలకు సంబంధించి ఆధారాలు తీసుకురావాలని అడగడంతో అక్కడనుండి వెళ్ళిపోయారు. నిర్మాణాలు చేసుకున్న హద్దులు ఏర్పాటు చేసుకున్న వారి వివరాలు సేకరించాలని అలాగే వారు ఏర్పాటు చేసుకున్న నిర్మాణానికి సంబంధించిన సామాగ్రిని తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆర్ ఐ ని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడితే కూల్చివేసేందుకు కూడా వెనుకాడబోమని తహసీల్దార్ వరందన్ తేల్చి చెప్పారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మపురి ప్రభాతవార్త:



గద్దర్ పట్ల బండి సంజయ్ చేసిన వాక్యాలను ఖండిస్తూ, స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా నంది విగ్రహం వద్దకు చేరుకొని మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గద్దర్ ప్రజల కోసం పోరాటం చేశారని, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పాటలు రచించడంతో పాటు పాడడంతో ఎంతో మంది ఉద్యమకారులను ఉత్తేజపరిచారని, అలాంటి వ్యక్తిపై అనుచిత వాక్యాలు చేయడం సమంజసం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అశోద అజయ్ , పాల గణేష్, రామ్ దేని మొగిలి , అప్పం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గర్భ కోశ వ్యాధి నివారణ శిబిరం

ఎండపల్లి ప్రభాత వార్త:



మండలంలోని కొత్తపేట గ్రామం నందు ఉచితంగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డా. మనోజ్ డా. తిరుపతి, డా. శ్రీ ప్రియ పర్యవేక్షణలో 32, గేదెలకు గర్భకోశ పరీక్షలు, 20 చూడి పరీక్షలు ,60 సాధారణ చికిత్సలు, మొత్తంగా 112 పశువులకు చికిత్సలు అందించినట్టు డా. మనోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేందర్, నాగరాజు, కుమార్, లక్ష్మి, రాము, తిరుపతి, రమణ, ఎల్లయ్య, మరియు తాజా మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు, ఏ ఎం సి డైరెక్టర్ శ్రీనివాస్, డైరీ చైర్మన్ కిషన్ రావు, జే ఎం ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు, మహేందర్ రెడ్డి, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## తనయునికి ఉద్యోగం రావడం లేదని తండ్రి ఆత్మహత్య

క్యాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తన కుమారునికి ఉద్యోగం రావడం లేదని తన కుమారుడు ఎలా జీవిస్తాడునని మనస్థాపానికి గురై తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పేడపల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన అడ్డగుట్ట సారంగం కుమారుడు శ్రీధర్ పై చదువులు చదివి ఇంటి దగ్గరే ఉంటున్నాడని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రావడం లేదని తన కుమారుడు ఎలా జీవిస్తాడని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

గొల్లపల్లి ప్రభాతవార్త :



జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు జాహ్నవి, భవ్యశ్రీ లను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ప్రసాద్ శాలువాతో సత్కరించారు. గత నెల లో నిర్వహించిన నెట్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరల్ అధికారి అనుపమ, ఫిజికల్ డైరెక్టర్ విజయ పాల్గొన్నారు

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మపురి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హిందువుల మనోభావాలను దెబ్బతీశారంటూ స్థానిక బిజెపి నాయకులు బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ మాట్లాడుతూ హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో కుంభమేళాకు వెళ్తారని, ఎవరి మనోభావాలు వారికి ఉంటాయని, అలాంటిది హిందువులను రెచ్చగొట్టే విధంగా ఖర్గే మాట్లాడాలని విమర్శించారు. అలాగే గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఏ విధంగా ఇస్తారని, తన కుటుంబ సభ్యులను అమెరికాకు పంపించి, సామాన్య ప్రజలను అడవి బాట పంపేందుకు ప్రోత్సహించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్ ,బెజ్జారపు లవన్, తిరుమందాసు సత్య నారాయణ , శ్రీధర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఆత్మ కమిటీ

మధిర జనవరి 29 ప్రభాతవార్త:

మధిర డివిజన్ ఆత్మ కమిటీ బుధవారం బాధ్యతలను స్వీకరించింది. మంగళవారం ఆత్మ కమిటీ ని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో చైర్మన్గా నియమితులైన బోనకల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు తోపాటు పలువురు డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్న తరుణంలో ఈ కార్యక్రమం జరగడం గమనార్హం.

## తహశీల్దార్ కార్యాలయంలో ర్యాంపు నిర్మాణం చేపట్టాలి

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయం లో ర్యాంప్ నిర్మాణం చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యంగుల విభాగం కార్య నిర్వాహక అధ్యక్షులు నులి గొండ భాస్కర్ ,ఒక ప్రకటనలో కోరారు,,ప్రభుత్వ కార్యాలయాల కు వివిధ పనుల నిమిత్తం వృద్దులు, దివ్యాంగులు, వస్తునప్పుడు కార్యాలయంలో ర్యాంపు నిర్మాణం చేపట్టక పోవడం వల్ల, చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాళ్ళు మెట్ల పైకి ఎక్కలేక, సత మతమవుతున్నారని, వెంటనే తహశీల్దార్ కార్యాలయంలో ర్యాంపు నిర్మాణం చేపట్టి, దివ్యాంగుల హక్కులు కాపాడి, వృద్ధులకు, దివ్యాంగులకు బాసటగా నిలువాలని వారు కోరారు, తహశీల్దార్ కదార్ల రవికాంత్, అద్దె భవనంలో కొన సాగుతున్న మండల కార్యాలయం లో వివిధ పనుల నిమిత్తం వస్తున్న దివ్యాన్గుల కొరకు నేనే స్వయంగా వచ్చి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నాం, దివ్యాంగులు ఎవరు కూడ అధైర్య పడవద్దు, అలాగే దివ్యాంగుల కోసం త్వరలోనే ర్యాంప్ నిర్మాణం చేపడతాం.

## రోడ్లపై తిరిగే పశువులను గోశాలకు పంపిస్తాం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలో కొందరు పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదులుతున్నారని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలకు పంపించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటన తెలిపారు. గతంలోనే పశువుల యజమానులకు ఇట్టి విషయంలో నోటీసులు అందించడం జరిగిందని, అయినప్పటికీ అలాగే రోడ్లపై వదిలిపెడు తున్నారని ఫిబ్రవరి 1 నుండి రోడ్లపై కనిపించే పశువులను గోశాలకు పంపించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వం మారినా రైతు వేదికలపై మారని చిత్రాలు

ఎండపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వం మారి సుమారుగా 13 నెలలు గడుస్తున్నా. రైతు వేదికల్లో మాత్రం మాజీ సిఎం కేసీఆరే సిఎం అనే విధంగా వారి చిత్రాలు దర్శన మిస్తున్నాయి, అని ప్రజలు చర్చించు కుంటున్నారు, మండల వ్యాప్తంగా రైతు వేదికల్లో మాజీ సిఎం, మాజీ మంత్రి చిత్రాలు (పెయింటింగ్)ఇంకా అలానే దర్శన మీస్తున్నాయి. రైతు వేదికల్లో, గత ముఖ్యమంత్రి చిత్రాన్ని తొలగించాలని, వారి స్థానంలో, నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాన్ని ఉంచాలని, పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా శ్రీ వీరాంజనేయ జాతర

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మాఘమావాస్య పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ వీరాంజనేయ జాతర బుధవారము ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో ఉదయం నుండే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. నా ఫ్రాక్ప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ లు స్వామివారిని దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు అంజనేయ స్వామి జాతరలో పాల్గొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. జాతర పురస్కరించుకొని గ్రామాల్లో పలు దుకాణాలు వెలసి జాతర సందడి నెలకొంది.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పైన కేసు నమోదు

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రాత్రి చుక్క జలపతి కిరణం షాప్ దగ్గర ఏలేశ్వరం సాయికుమార్ తండ్రి పేరు మనోహర్, 22 సం, వడ్రంగి పనిచేసుకుంటూ జీవిస్తున్నారు బుగ్గారం గ్రామం అను వ్యక్తి మద్యం మత్తులో న్యూసెన్స్ చేస్తున్నాడని డయల్ 100 కాల్ రాగా అక్కడికి వెళ్లిన కానిస్టేబుల్ ప్రవీణ్ మరియు హోంగార్డు సాజిద్ లను దుర్భాషలాడుతూ, వారి విధులకు ఆటంకం కలిగించినందుకు సాయి కుమార్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. పోలీసుల పట్ల అమర్యాదగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించే ఎవరికైనా కఠినమైన శిక్షలు ఉంటాయని యస్ యస్ శ్రీధర్ రెడ్డి అన్నారు

# మున్సిపల్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**-పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- 100 ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



నూతన భవన నిర్మాణాల అనుమతులు, నూతన లేఔట్ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలి సిబ్బంది అనుమతి లేకుండా సెలవులు మంజూరు చేయవద్దు మున్సిపాలిటీలలో ప్రతి ఒక్క అధికారి తన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా సమగ్రత కార్యాలయంలో సిరిసిల్ల మున్సిపాల్టీల పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్షించారు. మున్సిపాలిటీ లలో పని చేస్తున్న సిబ్బంది, అధికారుల వివరాలు, వారు నిర్వహిస్తున్న విధులు, సానిటరీ డోర్ కలెక్షన్ , ఎన్ని చెత్త బుట్టలు పంపిణీ చేసారు, వాహనాలు వివరాలు, వర్కింగ్ నాన్ వర్కింగ్, ట్రెడ్ లైసెన్సులు, వాటి ఆదాయ వివరాలు బిల్డింగ్ పెర్మిషన్స్, వి.ఎల్.టి, ఆస్తి పన్ను వసూళ్లు, స్లీపింగ్ యంత్రాలు, వాటర్ ట్యాంక్ ,డోజేర్స్, బ్లేడ్స్,వర్మి కాంపోస్ట్, ఎస్.టి.పి ప్లాంట్ పని తీరు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ మున్సిపాలిటీ సిబ్బంది కి అనుమతి లేనిదే సెలవులు మంజూరు చేయరాదని అన్నారు. సిరిసిల్ల పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య సిబ్బంది హాజరు అటెండెన్స్ పక్కాగా నమోదు జరగాలన్నారు .ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా చేయాలని అన్నారు. మున్సిపల్ వాహనాలకు ప్రభుత్వ పెట్రోల్ బంక్ లో మాత్రమే డీజిల్ వాడాలని అధికారులకు ఆదేశించారు . మున్సిపల్ వాహానాలకు జి.పి.ఎస్. ట్రాకర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేయాలని అన్నారు. మున్సిపాలిటీ లలో జారీ చేసిన ట్రెడ్ లైసెన్స్, వాటి రిన్యువల్స్, వసూలు చేస్తున్న లైసెన్స్ ఫీజు పునః పరిశీలించాలని, పూర్తి స్థాయిలో ప్రతి వ్యాపారి నుంచి ట్రెడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని, కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు.నూతన భవన నిర్మాణాల అనుమతులు, నూతన లేఔట్ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. నూతన లేఔట్ లలో ఓపెన్ ప్లేస్, ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అన్నారు.పట్టణాలలో మొక్కల పెంపకం, త్రాగు నీటి సరఫరా సంబంధిత వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద బ్లేడ్ యంత్రాలతో మిడియన్, రొడ్డు పక్కన ఉండే పిచ్చి మొక్కల తొలగిస్తూ శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీ లలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి గతులు తెలుసుకున్న కలెక్టర్ ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. పట్టణాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని నిర్మాణాలకు ఆస్కారం ఇవ్వవద్దని, వాటర్ బాడిస్ ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల మునిసిపల్ కమీషనర్ లావణ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-జంతు సంరక్షణ చర్యలపై రూపోందించిన పోస్టర్ ఆవిష్కరణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జంతు సంరక్షణ చర్యలపై రూపోందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా)ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సి న ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని, వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాత వార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున కరీంనగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఎన్నికల నియమావళిపై జిల్లా అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు వంటివి తొలగించాలని అన్నారు. బస్టాండ్, పబ్లిక్ పార్క్ వంటి ప్రజలు సందర్శించే చోట్లలో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తీసివేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చేరిపివేయాలని, ప్రజలను ప్రభావితం చేసే దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబం ధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఎక్కడ ఉన్నా మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను రాజకీయ సమావేశాలకు ఉపయోగించరాదని, ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి రాజకీయపరమైన సమావేశాల్లో పాల్గొనరాదని సూచించారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేయాలని అన్నారు.. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు తదితర ప్రార్థన మందిరాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించకూడదన్నారు. ప్రైవేట్ భవనాల యాజమానుల అనుమతి లేకుండా పోస్టర్లు



అంటించడం, రాయడం చేయకూ డదన్నారు. స్థానిక అధికారుల అనుమతులు లేకుండా పార్టీలు కానీ, అభ్యర్థి గాని బహిరంగ సమావేశాలు నిర్వహించరాదన్నారు. కొత్త పథకాల ప్రకటన, ప్రాజెక్టుల శంకుస్థాపన, కొత్త పనుల మంజూరు, ఆర్థిక గ్రాంట్లు ప్రకటించడం చేయరాదన్నారు. ఈ సమావేశంలో అడిష నల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి

**- గ్రామాలలో ఉదయం వేళలో ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరించాలి**

**-ఫ్లెక్సీలు, గోడలపై రాతలు తొలగించాలి**

**-ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారుజిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో ఎంపీఓలతో సమావేశం నిర్వహించారు.జిల్లాలోనీ ఆయా మండలాల వారీగా హౌస్ టాక్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలాల్లోని గ్రామాల వారీగా ఏ గ్రామంలో చెత్త సేకరణకు ట్రాక్టర్లు తిరుగుతున్నాయి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో హౌస్ టాక్స్ 100 శాతం పూర్తి చేయాలని సంవత్సర అకాడమీకి పూర్తి కావస్తుందని కావున పంచాయతీ సెక్రెటరీ కరోబార్లు క్షేత్రస్థాయిలో హౌస్ టాక్స్ పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అలాగే ప్రతి గ్రామంలో ఉదయం 6, గంటల నుండి చెత్త ట్రాక్టర్లు క్షేత్రస్థాయిలో తిరిగి చెత్త సేకరించాలని ఎంపీఓ లకు ఆదేశించారు.అలాగే ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఈరోజు నుండి అమల్లోకి వచ్చిందని రాబోయే మూడు రోజుల్లో ప్రభుత్వ ఆఫీసులో ప్రవేట్ ప్లేసులో ఫ్లెక్సీలు హోర్డింగ్లు గోడ పైన రాసి వున్న పూర్తి స్థాయిలో తొలగించాలని. గోడలపై కలర్ వేయించాలని అధికారులకు ఆదేశించారు. మరియు ఎమ్మెల్సీ ఎలక్షన్ తో పాటు ప్రభుత్వం స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లయితే స్థానిక ఎలక్షన్లకు కూడా అధికారులందరూ మీ పరిధిలో ఉన్న సిబ్బందిని గాని పోలీస్ స్టేషన్లో ముఖ్యంగా ఓటర్ లిస్ట్ ను సిద్ధం చేసుకోని ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిపిఓ , మధన్ మోహన్, డి ఆర్ డి ఓ, రఘు వరుణ్, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పుదుచ్చేరిలో జనవరి 21 నుండి 25 వరకు దక్షిణ భారత సైన్స్ ఫెస్టివల్ లో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కేరళ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి 196 మంది విద్యార్థులు పాల్గొనగా తెలంగాణ ట్రోఫీ తో పాటు ద్వితీయ బహుమతి గెలుచుకున్న జగిత్యాల మోంట్ కార్మెల్ హై స్కూల్ కి చెందిన విద్యార్థి సి మణిదీప్ గైడ్ టీచర్ కవిత, మల్టిక్రాప్ ప్రొటెక్టర్ తయారు చేసిన మెట్ పల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు వర్షిత,వాగ్దేవి గైడ్ టీచర్ సతీష్ మరియు ఉపాద్యాయ విభాగం లో అభరాజ్ లను జిల్లా కలెక్టర్ శ సత్యప్రసాద్ మరియు అదనపు కలెక్టర్ శ్రీ గౌతంరెడ్డి లు అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి కె రాము ,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మేట్పల్లీ ప్రధానోపాధ్యాయులు కనక తార పాల్గొన్నారు

# తెలంగాణ డి ఎం ఈని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ డిఎంఈ డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ ని వారి కార్యాలయంలో బుధవారం కలిసి జగిత్యాలలో ఎంసీఏ జిజిహెచ్ లకు సూపరింటెంట్‌లేకపో వడం వల్ల ఇబ్బందిగా మారిందని త్వరితగతిన జగిత్యాల హాస్పిటల్ కు ప్రజల శ్రేయస్సు కోసం సూపరిండెంట్ నియామకం త్వరితగతిన చేపట్టాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట బియ్యమిఅకాడమిక్ శివరామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.